Read / Share / Follow

www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/
www.twitter.com
/leaderramanamurthy/

సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

గురువారం • 2 జనవరి 2020 । సంపుటి : 22 సంచిక : 156 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

అంతటా.. నూతనోత్సాహం



- అంబరాన్ని తాకిన సంబరం
- అర్ధరాత్రి నుంచే ఆలయాల్లో రద్దీ
- బీచ్‌లో.. హుషారుగా యువత
- పర్యాటకం అదుర్స్


విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కొత్త సంవత్సరం వచ్చిందంటే చాలు, జనం మదిలో సంబరం అంబరాన్ని తాకుతుంది. కొత్త అంటేనే అదో మోజు. ఎన్నో ఆశలను మోసుకువస్తుందని, తమను ఎక్కడో తీసుకుపోయి కూర్చోబెడుతుందని. దాంతో, అందమైన విశాఖ నగరం ఆనందంగా 2020 నూతన సంవత్సరానికి కోటి ఆశలతో స్వాగతం పలికింది. నూతన సంవత్సరం-2020 వేడుకలు నగరంలో అంబరాన్నంటాయి. బీచ్‌రోడ్డు ప్రాంతంలో అర్ధరాత్రి దాటినా ఎటు చూసినా జనసందోహం కనిపించింది. ఎక్కడ చూసిన విద్యుత్ కాంతులు, డీజేలతో ప్రముఖ హోటల్స్ సందడి చేశాయి. యువత ఉత్సాహంతో 2019కి వీడుకోలు చెబుతూ 2020 నూతన సంత్సరానికి స్వాగతం పలికారు. పండుగ వాతవరణంలో నగరమంతా అంబరాన్నంటాయి. సాగర తీరంలో ఇసుక వేస్తే రాలని జనం ఒక్కసారిగా రావడంతో ట్రాఫిక్ రద్దీ నియంత్రించేందుకు పోలీసులు నానా అవస్థలు పడ్డారు. ఎక్కడా యువత తప్పుదోవ పట్టకుండా..వెహికల్ స్పీడ్‌కు కళ్ళెం వేసేందుకు, పోలీసులు

మిగతా 2లో





కొత్త వెలుగులు



నూతన సంవత్సర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అర్ధరాత్రి బీచ్‌రోడ్‌లో బాణాసంచా వెలుగులు విరజిల్లాయి. యువత కేరింతలతో ఆ ప్రాంతం మారుమోగింది. రాత్రి 8గంటలకే యువత బీచ్‌కు చేరుకుని తెల్లవారుజామున 3గంటల వరకూ ఆనందోత్సవాలతో సందడి చేసింది.

–ఫొటో: జి. తిరుపతిరావు, లీడర్ ఫొటోగ్రాఫర్

రాయితీ ఉల్లి కిలో రూ.15



- 2నుంచి రైతుబజార్లలో అమ్మకాలు
- మార్కెటింగ్‌శాఖ సిద్ధం
- కొత్త ఏడాది వినియోగదారులకు తీపి కబురు

(లీడర్, ప్రత్యేక ప్రతినిధి)

ఉల్లి తల్లి దిగిరానుంది. రాయితీ ఉల్లి కేజీ రూ.15కే దొరకనుంది. కానీ 'కండీషన్స్ అప్లయ్'. అది అంతే..ఇప్పటికే రాయితీ ఉల్లి లేక గగ్గోలు పెడుతున్న వినియోగదారులకు ఈ

మిగతా 2లో

జనం నెత్తిన జగన్ కుంపటి

రైతుల నిరసనలో బాబు నిప్పులు



అమరావతి: ముఖ్యమంత్రి జగన్ భయపడితే భయపెడతాడని, గట్టిగా ఎదురుతిరిగితే పులివెందుల పారిపోతాడని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. పులివెందుల పారిపోయాలా? జై అమరావతి అంటూ నినదించాలని చంద్రబాబు అమరావతి రైతుల నిరసన భాగంగా పిలుపునిచ్చారు. జనసేనాని పవన్ కల్యాణ్ ను రాజధాని ప్రాంత గ్రామాల్లో పర్యటించకుండా ఎందుకు అడ్డుకున్నారన్నారు. తాను నిజంగా ఆరోజు అడ్డుకుంటే జగన్ పాదయాత్ర చేసి ఉండేవాడా? అని ప్రశ్నించారు. పోలీసులు లేకుండా జగన్ బయట తిరగలేని పరిస్థితి ఉంద

మిగతా 2లో

ఒక్కటిగా.. రాజధాని రాగం



- విశాఖ కోసం ఐక్యతాగానం
- స్మార్ట్ సిటీదే కొత్త ఏడాది
- విశాఖ వైపు ఏపీ చూపు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ రాజకీయ చరిత్రలో మరో సువర్ణాధ్యాయానికి నాంది పలుకుతోంది. అభివృద్ధిని ఆకాంక్షిస్తూ, ప్రాంతీయ అభిమానాన్ని చాటిచెబుతూ. ప్రజల మనోభావాలకు అద్దం పడుతూ రాజకీయలకు అతీతంగా 'విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్' విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకే స్వరం వినిపించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. గతంలో రాష్ట్ర రాజధాని అవకాశం విశాఖకు తృటిలో వచ్చి తప్పిపోయినా ఈసారి కనీసం 'పరిపాలనా రాజధాని'నైనా తెచ్చుకోవాలన్న కసి ఇక్కడ రాజకీయ నాయకులు, ప్రజా, విద్యార్థి సంఘాలు, ఉత్తరాంధ్ర సానుభూతిపరుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నోటి వెంట ' విశాఖ పరిపాలనారాజధాని' అన్న మాట రావడమే ఆలస్యం 'విశాఖ' అభివృద్ధి, ప్రాధాన్యత, రాష్ట్ర ప్రయోజనాలు ఒక్కసారిగా అందరిలో మరో సారి తట్టిలేపినట్టు అయింది. విశాఖ అభివృద్ధిపై ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో వుండడం, ఇది త్వరలోనే కార్యరూపం దాల్చనుండడంతో విశాఖవాసుల్లో ఆనందం మిన్నంటుతోంది.

అందరికీ ఒకే మాట: ముఖ్యంగా ఈసారి అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఒకే మాటపై నిలబడడం విశాఖ రాజకీయాలనే కొత్త మలుపు తిప్పుతోందన్న వాదన వినిపిస్తోంది. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు పట్ల విపక్షాలు ఏవిధంగా స్పందిస్తాయో, ఎలాంటి పరిస్థితులకు దారితీస్తాయో ? విశాఖ పరిపాలనారాజధాని విషయంలో మళ్లీ ఎలాంటి ఆటంకాలు ఎదురౌతాయో ? అన్న ఆందోళన అందరిలో వ్యక్తమైనప్పటికీ, ఉత్తరాంధ్రకు చెందిన విపక్ష పార్టీల నాయకులు ప్రజాభీష్టానికే కట్టుబడి ప్రకటనలు చేయడాన్ని అందరూ స్వాగతిస్తున్నారు. నిజానికి ఈపాటికే విశాఖనగరం ప్రపంచ దేశాల్లో వున్న ప్రముఖ నగరాల్లో అగ్రభాగాన నిలిచి వుండేది. అయితే అన్ని వనరులున్నా... దాన్ని సద్వినియోగం చేసుకునే విషయంలో మన పాలకులు, ఇక్కడి రాజకీయ పార్టీ నేతలు చేసిన తప్పిదానికి ఆశించిన స్థాయిలో విశాఖ అభివృద్ధి సాధించలేక పోయిందన్న వాదన కూడా వుంది. అలాంటి వారు సైతం నేడు పరిపాలనా రాజధాని విషయంలో కలిసిరావడం విశేషం.

నాడు - నేడు: గతంలో 'సమైక్యాంధ్ర ఉద్యమం 'సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు ఒకే మాటకు కట్టుబడి వున్నాయి. వేర్వేరుగా

మిగతా 2లో

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | గురువారం 2-1-2020

ల్యాప్‌టాప్.. మొబైల్ ఫోన్లు చోరీ చేస్తున్న వ్యక్తి అరెస్ట్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రైల్వే ఏసీ కోచ్‌లో ప్రయాణికుల ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు తస్కరించే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు ఉమ్మడి గాలింపులో నిందితుడు బిశ్వజిత్ కౌశల్(25) పట్టుబడ్డాడు. ఈ సందర్భంగా సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ జితేంద్ర శ్రీవత్సవ్ మాట్లాడుతూ... ఆరు ల్యాప్‌టాప్‌లు, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుడు ఒడిశాలోని కొరాపుట్‌కు చెందిన వ్యక్తి అని ఆయన తెలిపారు. వాల్తేర్ డివిజన్ పరిధిలో మార్చి నుంచి ఇప్పటి వరకూ 9 చోరీలకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. చోరీ సొత్తు విలువ పది లక్షలు అని... మంచినీళ్లకు, కాలకృత్యాలకు వెళ్లే వారే టార్గెట్ అని శ్రీవత్సవ్ తెలిపారు.


ఇస్రో నామ సంవత్సరంగా 2020

త్వరలో చంద్రయాన్-3- ఇస్రో చైర్మన్



బెంగళూరు: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఈ ఏడాది పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టబోతోంది. గగన్ యాన్, చంద్రయాన్-3 సహా పలు భారీ ప్రాజెక్టులను చేపట్టబోతోంది. అంతరిక్షంలోకి మనుషులను పంపించడానికి ఉద్దేశించిన గగన్ యాన్ ప్రాజెక్టు పనులకు ఈ ఏడాదే ఆరంభించబోతున్నట్లు ఇస్రో చైర్మన్ కే శివన్ వెల్లడించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ఏడాదిలో చేపట్టబోయే ప్రాజెక్టుల వివరాలను ఆయన వెల్లడించారు. మానవ సహిత ప్రయోగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వబోతున్నట్లు శివన్ వెల్లడించారు. దీనికి సంబంధించిన పనులు ఆరంభం అయ్యాయని తెలిపారు. అంతరిక్షంలోకి వెళ్లడానికి నలుగురు భారతీయులను ఎంపిక చేశామని అన్నారు. వారి వివరాలను ఇప్పుడిప్పుడే వెల్లడించలేమని చెప్పారు. భూమి ఉపరితలం నుంచి సుమారు 400 కిలోమీటర్ల ఎత్తు వరకు మనుషులను తీసుకెళ్తామని, అక్కడి కక్ష్యలోకి వారిని ప్రవేశపెడతామని అన్నారు. దీనికి రష్యా సహకారాన్ని తీసుకోవాల్సి ఉంటుందని శివన్ తెలిపారు. అంతరిక్షంలోకి వెళ్లడానికి అవసరమైన శిక్షణను రష్యా ద్వారా ఇప్పిస్తామని అన్నారు. చంద్రయాన్-2 ప్రాజెక్టు విఫలమైనప్పటికీ తాము వెనుకంజ వేయబోవట్లేదని శివన్ స్పష్టం చేశారు. ఈ ఏడాదిలోనే చంద్రయాన్-3ని చేపట్టబోతున్నామని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవలే అనుమతి ఇచ్చిందని అన్నారు. చంద్రయాన్-3 ప్రాజెక్టులు పనులు ఇప్పుడు చేపట్టినప్పటికీ దీన్ని వచ్చే ఏడాది ప్రయోగించే అవకాశాలను పరిశీలిస్తున్నామని శివన్ తెలిపారు. చంద్రయాన్-2 వైఫల్యానికి సంబంధించిన దుష్ప్రభావం దీనిపై పడబోదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి లభించిన నేపథ్యంలో తాము ఈ ప్రాజెక్టు పనులను మరింత ముమ్మరం చేస్తామని అన్నారు. ఆ వైఫల్యాల నుంచి గుణపాఠాన్ని నేర్చుకున్నామని చెప్పారు. చంద్రయాన్-2 తరహాలోనే కొత్తగా చేపట్టబోయే ప్రయోగంలో ల్యాండర్ ఉంటుందని, కొత్తగా రోవర్ ను జత చేసినట్లు తెలిపారు. గతంలో చేపట్టిన ప్రాజెక్టులో రోవర్ లేదని, ఈ సారి చంద్రుడి ఉపరితలాన్ని మరింత క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని నిర్ణయించుకున్న నేపథ్యంలో రోవర్ ను జత చేయబోతున్నామని శివన్ అన్నారు. దీనికోసం సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఉన్న శ్రీహరికోటకు అదనంగా మరో ప్రయోగ కేంద్రాన్ని నిర్మించబోతున్నామని శివన్ తెలిపారు. దీనికోసం తమిళనాడులోని తూత్తుకుడి వద్ద అవసరమైన భూమిని సేకరించనున్నట్లు తెలిపారు. తూత్తుకుడి సముద్రతీర ప్రాంతంలో ఈ సరికొత్త ప్రయోగ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. శ్రీహరికోటతో పాటుగానే తూత్తుకుడి నుంచీ ప్రయోగాలను కొనసాగిస్తామని చెప్పారు. ఎన్ని లాంచ్ ప్యాడ్లను నిర్మించాలనే విషయంపై ఇంకా ఎలాంటి నిర్ణయాన్నీ తీసుకోలేదని అన్నారు.

విశాఖ క్రైం రిపోర్టర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



ఎస్ఏడీ, న్యూస్ లీడర్: నూతన సంవత్సరం సందర్భంగా విశాఖ క్రైం రిపోర్టర్స్ అసోసియేషన్ డైరీ ఆవి ష్కరణ కార్యక్రమం బుధవారం విశాఖ పోలీస్ కమిషన రేట్‌లో నిర్వహించారు. ఈ మేరకు విశాఖ పోలీస్ కమిషనర్ ఆర్ పి మీనా చేతుల మీదుగా ఈ డైరీ ఆవిష్కరణ చేపట్టారు. తదానంతరం భారీ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు.

నిరంతరం వార్తలను సేకరించటంలో ముఖ్యంగా క్రైమ్ రిపోర్టర్స్ పాత్ర ఎంతో కీలకమని కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు నూతన సంవత్సరంలో అంతా ఆయురాగ్యోలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ-2 రంగారెడ్డి, క్రైమ్ రిపోర్టర్ అసోసియేషన్ కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి మూడు ఇళ్లు దగ్ధం



విజయనగరం : విజయనగరం జిల్లాలో దత్తిరాజేరు మండలంలోని పెదకాద గ్రామంలో బుధవారం జరిగిన అగ్ని పమ్రాదం జరిగింది. ప్రమాదంలో మూడు పూరిళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో దళిత కాలనీకి చెందిన సోమా దుల పెంటమ్మ, సీతమ్మ, తమ్మయ్య లకు చెందిన ఇల్లు కాలి బూడిదయ్యాయి. తమ్మయ్య ఇంట్లో గ్యాస్ నుంచి అగ్గి రావడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానికులు చెబుతున్నారు. గజపతినగరం అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు.

సీఎం జగన్‌కు టీటీడీ వేద పండితుల ఆశీర్వచనాలు



తాడేపల్లి : నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి టీటీడీ అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. తాడేపల్లిలోని నివాసంలో బుధవారం ముఖ్యమంత్రికి వేదపండితులు ఆశీర్వచనాలు ఇచ్చి శ్రీవారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, దేవాదాయా శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు. 2020 ఆంగ్ల నూతన సంవత్సరంలో శ్రీవారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరికి ఉచిత లడ్డూను అందచేయాలని టీటీడీ నిర్ణయించింది. ప్రస్తుతం అలిపిరి, శ్రీవారి మెట్లు మార్గాల నుంచి కాలినడకన తిరుమల వచ్చే భక్తులకు మాత్రమే ఒక ఉచిత లడ్డూను టీటీడీ అందచేస్తోంది. ఆ మేరకు ప్రతి రోజు 20వేల లడ్డూలను అందిస్తోంది. నూతన ప్రతిపాదనలో భాగంగా తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడికి ఒక లడ్డూను ఉచితంగా అందచేయనుంది. ఈ విధానాన్ని వైకుంఠ ఏకాదశి సందర్భంగా జనవరి 6 నుంచి అమలులోకి తీసుకురానుంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో అత్యవసర విభాగాల్లో పనిచేసే సిబ్బంది మరో ఆరు నెలల పాటు సమ్మె చేయడాన్ని నిషేధిస్తూ దేవాదాయ శాఖ కార్యదర్శి నిన్న (మంగళవారం) ఉత్తర్వులిచ్చారు. టీటీడీలో ప్రతి ఆరు నెలలకొకసారి ఇలా సమ్మెను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం సాధారణంగా జరిగే ప్రక్రియ.

కర్ణాటక సీఎం కాన్వాయ్‌లో కారు బోల్తా

డ్రైవర్‌కు తీవ్రగాయాలు

బెంగళూరు: కర్ణాటక ముఖ్యమంత్రి యడియూరప్ప కాన్వాయ్ లోని ఇన్నోవా కారు బోల్తా కొట్టిన ఘటనలో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆటోలో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు గాయపడ్డారు. కాన్వాయ్ యశవంతపుర ఫ్లై ఓవర్ పై వెళ్తుండగా అతివేగంతో బోల్తా కొట్టింది. అనంతరం డివైడర్‌ను ఢీకొట్టి అటువైపు రోడ్డుకు వెళ్లి ఆ రోడ్డులో ప్రయాణిస్తున్న ఆటోను, అనంతరం వ్యాన్ ను ఢీకొట్టి నిలిచిపోయింది. అద ృష్టవశాత్తు భారీ ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే... మంగళవారం యడియూరప్ప తుమకూరు బయలుదేరారు. ఆయన వెంట సీఎం కార్యదర్శి సెల్వకుమార్ కూడా బయలుదేరారు. కార్యదర్శితో మాట్లాడాల్సి ఉండడంతో సీఎం ఆయనను తన కారులో కూర్చోబెట్టుకున్నారు. దీంతో సెల్వకుమార్ కారు ఖాళీగా కాన్వాయ్ లో ప్రయాణిస్తోంది. ఫ్లై ఓవర్ వద్దకు వచ్చేసరికి డ్రైవర్ కారుపై నియంత్రణ కోల్పోవడంతో ప్రమాదం జరిగింది. ఎయిర్ బ్యాగులు తెరుచుకోవడంతో డ్రైవర్ వినయ్ ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఈ ఘటన కారణంగా ఫ్లై ఓవర్ పై అరగంటపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. ప్రమాదం అనంతరం సీఎం యథావిధిగా తుమకూరు వెళ్లిపోయారు.



పెరిగిన వంట గ్యాస్ సిలిండర్ ధర!



న్యూఢిల్లీ: సబ్సిడీ రహిత వంట గ్యాస్ సిలిండర్ ధరను పెంచుతున్నట్టు ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ప్రకటించాయి. 14.2 కిలోల సిలిండర్ పై న్యూఢిల్లీలో రూ. 19, ముంబైలో రూ. 19.50, ఇతర ప్రాంతాల్లో రూ. 20 వరకూ పెంచుతున్నట్టు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రకటించింది. దీంతో వరుసగా ఐదో నెలలో సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ధర పెరిగినట్లయింది. ఈ ఐదు నెలల వ్యవధిలో గ్యాస్ సిలిండర్ ధర రూ. 140 పెరిగినట్లయింది. ధరల పెంపు తరువాత ప్రస్తుతం న్యూఢిల్లీలో రూ. 684గా ఉన్న సిలిండర్ ధర రూ. 714కు చేరింది. ముంబైలో సిలిండర్ ధర రూ. 895కు పెరిగింది. ఇక కోల్ కతాలో రూ. 747, చెన్నైలో రూ. 734కు సిలిండర్ ధర చేరింది. పెంచిన ధరలు తక్షణం అమలులోకి వస్తాయని ఐఓసీఎల్ వెల్లడించింది. ఇదే సమయంలో 19 కిలోల బరువుండే కమర్షియల్ సిలిండర్ ధర ఢిల్లీలో రూ. 1,241, ముంబైలో రూ. 1,190గా ఉందని ఇండియన్ ఆయిల్ పేర్కొంది.

బాలల కోసం సమాజ సేవ అభినందనీయం

ఎంవీపీ జోన్ సీఐ షణ్ముఖరావు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: పిల్లల కళ్లలో ఆనందం చూసేందుకు సమాజ సేవలో భాగంగా మా పేమ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ఎంవీపీ జోన్ సిఐ షణ్ముకరావు కొనియాడారు. మా ప్రేమ సంస్థ వ్యవస్థాపకుడు ముకుంద ఆధ్వర్యంలో నూతన సంవ త్సర వేడుకలు 2020 ఎంవీపీ స్టేషన్‌లో 40 మంది చిన్నా రులతో నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ పిల్లల మధ్య నూతనదినోత్సవ వేడు కలు జరుపుకోవడం ఆనందంగా వుంద న్నారు. ఇటువంటి సామాజిక కార్యక్ర మాలు మరిన్ని నిర్వహించి పిల్లలు ఆదుకోవాలని కోరారు.

అంతటా నూతనోత్సాహం

(మొదటిపేజీ తరువాయి)



భారీగా మోహరించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించారు. అర్ధరాత్రి 12.00గంటలకు నింగిపై ఒక్కసారిగా మందుగుండు సామాగ్రి నూతన కాంతులు విరజింపజేసాయి. యువత పండుగ వాత వరణం నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. గత నాలుగురోజులుగా చలి పులి విశాఖను వణికించడంతో నూతన సంవ్సతరం వేడుకలుకు పెద్దలు బయటకు రాలేకపోయారు. ఎక్కువ సంఖ్యలో ఎటూచూసిన యువత వాహనాల జోరుతో రెచ్చిపోయినా పోలిసులు ఎక్కడక్కడ కళ్ళెం వేయడంతో అంతా 'హ్యాపీ' న్యూ ఇయర్‌గా వేడుకలు సాగాయి.

ప్రముఖ ఆలయాలన్నీ రద్దీ: విశాఖనగరం ఆశీల్‌మెట్ట ప్రాంతంలో కొలువుదీరిన వినాయక ఆలయం, బురుజుపేట శ్రీ కనకమహాలక్ష్మి, సింహచల సింహాద్రి అప్పన్న, వన్‌టౌన్, చౌత్రీ సత్యన్నారాయణ స్వామి, వెంకటేశ్వరస్వామి, చర్చిలు, మసీద్‌లు తదితర ఆలయాల్లో బుధవారం భక్తులతో కిటకిటలాడాయి. నూతన సంవత్సరంలో అంతా మంచే జరగాలని కోరుకుంటూ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక ఆలంకరణతో రూపుదిద్దుకున్న ఆలయాలు, విద్యుత్ కాంతులతో దేవాలయాలు నూతన రంగులు దిద్దుకున్నాయి. ఆలయ నిర్వాహకులు భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేసి దైవదర్శనాలు కల్పించారు.

ఒక్కటిగా 'రాజధాని' రాగం

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యమాలు నిర్వహించినా సమైక్యాంధ్ర సాధనకు వారు పోరాటం సాగించారనే చెప్పాలి. అలాగే ప్రత్యేక రైల్వే జోన్ విషయంలో కూడా వేర్వేరుగా అయినా పోరాటం చేశాయి. ఈ నేపథ్యంలో పలువురు ఉత్తరాంధ్ర సానుభూతిపరులు సైతం పాలనారాజధాని సాధన కోసం అందరిలో మరింత చైతన్యాన్ని తీసుకువస్తున్నారు. ఇందులో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశాలను కూడా నిర్వహిస్తూ వారి వారి అభిప్రాయాలను స్వీకరించి ప్రజల ముందుకు వుంచుతున్నారు. రాష్ట్ర మాజీ మంత్రులు, సీనియర్ రాజకీయ నాయకులు, మేధావులు అంతా 'విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్"కు సై అనడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. అధికార వైఎస్ఆర్‌సీపీతో పాటు నాయకులు ఇప్పటికే తమ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించి సంగతి తెలిసిందే. జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్, విశాఖ లోక్‌సభ సభ్యులు, పార్టీ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరరావు, విశాఖ లోక్‌సభ సభ్యులు,ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పరిపాలనారాజధాని విషయంలో హర్షం వ్యక్తం చేశారు. మరో వైపు ఉత్తరాంధ్రకు చెందిన ప్రతిపక్ష టీడీపీ,బీజేపీ, సీపీఐ, ఇతర రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కూడా ఇందుకు మద్దతు ఇస్తున్నారు.రాష్ట్ర మాజీమంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు , మాజీ మంత్రి కోండ్రు మురళీ,భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు,సీపీఐ నగర కార్యదర్శి ఎం.పైడిరాజు, ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాజుగౌడ్ యాత,వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా,ఉద్యోగ,విద్యార్థి సంఘాలు, ఉత్తరాంధ్ర సానుభూతి పరులు అనేక మంది విశాఖను పరిపాలనా రాజధానిగా చేయాల్సిందేనని ముక్తకంఠతో పేర్కొనడం విశేషం. అందరిలోను సానుకూల దృకృథం వ్యక్తం అవుతుండడంతో విశాఖ పరిపాలనారాజధాని కావడానికి ఎలాంటి ఆటంకాలు వుండబోవన్న సంకేతాలు కనిపిస్తున్నాయి.ఏది ఏమైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన అందరిలోను నూతనోత్సాహాన్ని, భవిష్యత్తుపై ఆశలను చిగురించాయనే చెప్పాలి. ఇది విశాఖ ప్రాంత రాజకీయ నాయకులు,ప్రజల ఐక్యమత్యానికి కూడా తార్కాణంగా నిలవనుందని పలువురు రాజకీయ పరిశీలికులు భావిస్తున్నారు.

జనం నెత్తిన 'జగన్' కుంపటి

(మొదటిపేజీ తరువాయి)

న్నారు. జగన్‌ను ముఖ్యమంత్రిని చేసి ఏపీ ప్రజలు నెత్తి మీద కుంపటి పెట్టుకున్నారని చెప్పారు. తన మీద కక్ష తోనే రాజధాని మార్చాలని చూస్తున్నాడని చంద్రబాబు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ముద్దులు పెట్టి ఇప్పుడు గుద్దులు గుద్దుతున్నారన్నారు. అమరావతి పరిరక్షణ అందరి సంకల్పం కావాలని ఐదుకోట్ల ప్రజలు, ముఖ్యంగా యువత తమ ఉపాధి అవకాశాల కోసం అమరావతిని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. రాజధాని అమరావతి పరిరక్షణ కోసం పార్టీ నేతలతో పాటు పలువురు జేఏసీకి విరాళాలు ఇవ్వడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంతకు ముందు చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు విజయవాడ కనకదుర్గమ్మను సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఇంద్రకీలాద్రిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజధానిని మార్చడం పట్ల ఐదు కోట్ల మంది ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా జగన్ తన ఆలోచనను మానుకోవాలని పిలుపునిచ్చారు. దుర్గమ్మ గుడి నుంచి నేరుగా చంద్రబాబు అమరావతి ప్రాంతంలో రైతుల వద్దకు వెళ్లారు. వారితో పాటు ఆందోళనల్లో పాలుపంచుకున్నారు.

అమరావతే ఆయన ఆశ.. ధ్యాస..

రైతులతో కలసి భువనేశ్వరి నిరసన: మా ఆయన ఆశ, ధ్యాస అమరావతి రాజదాని గురించేనని మాజీ ముఖ్య మంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. అమరావతి రైతులతో పాటుగా నూతన సంవత్సరం వేళ రైతుల దీక్షలో చంద్రబాబుతో పాటు భువనేశ్వరి నిరసనలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చంద్రబాబు భోంచేసేటప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ గురించి ఆలోచించే వారని, ఆయన నిత్యం అమరావతి గురించే మాట్లాడే వారని భువనేశ్వరి తెలిపారు. రాజధాని అమరావతి అంటే చంద్రబాబుకు ఎనలేని ప్రేమ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయాలన్న తపన నిత్యం తన భర్తలో కన్పిస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్, అమరావతే చంద్రబాబు ధ్యాస అని భువనేశ్వరి తెలిపారు. తాను రైతుల దీక్షకు మద్దతు తెలుపుతున్నానని, ఈ ఉద్యమం మరింతగా పెరగాలని భువనేశ్వరి ఆకాంక్షించారు. అమరావతిలోనే రాజధాని ఉండేందుకు మరింత ఉద్యమించాలని తెలిపారు.

రాయితీ ఉల్లి కిలో రూ.15

(మొదటిపేజీ తరువాయి)

వార్త కాస్త శుభవార్తే అయినప్పటికీ రైతుబజార్లలో రాయితీ ఉల్లి కనిపించాలంటే మరో రెండ్రోజులు ఆగాల్సిందేనని మార్కెటింగ్‌శాఖ సిబ్బంది చెబుతున్నారు. ఉల్లిపాయల పంట దెబ్బతిని, వర్షాభావం, వరదల కారణంగా జాతీయ స్థాయిలో సరఫరా తగ్గింది. దీంతో డిమాండ్ పెరిగింది. కేజీ ఉల్లి రూ.180వరకు బహిరంగ మార్కెట్‌లో విక్రయించారు. అయితే అన్ని వర్గాలనూ దృష్టిలో పెట్టుకుని వైసీపీ ప్రభుత్వం రైతుబజార్లలో కేజీ ఉల్లి కేవలం రూ.25కే అందేలా చేసింది. అయితే అంతకంతకు డిమాండ్ పెరిగిపోతుండడంతో ప్రత్యామ్నాయాలు చేపట్టినా డిమాండ్ తగ్గలేదు. ఈజిప్ట్, టర్నీ నుంచి సరకు తెప్పించినా చాల లేదు. చాలా చోట్ల డిమాండ్‌కు తగ్గ సరకు లేకపోవడంతో రైతుబజార్లలో రాయితీ ఉల్లి కోసం జనం క్యూ కట్టారు. చాలా చోట్ల వృద్ధులు ఇబ్బంది పడ్డారు.

కేపీ ఉల్లికే రాయితీ: మైదుకూరు ప్రాంత కేపీ (కృష్ణాపురం) రకం ఉల్లిని దిగుమతి చేసుకున్నారు. తొలుత వాటిని కిలో రూ.50చొప్పున రైతుబజార్లలో అమ్మేందుకు అంతా ఏర్పాట్లు సిద్ధం చేసుకున్నారు. అయితే రూ.25ల ఉల్లినే ఇలా రూ.50చేసి అమ్మేస్తున్నారంటూ జనం మండిపడడంతో అధికారులు కంగు తిన్నారు. ఎంత చెప్పినా ప్రజలు వినలేదు. దీంతో చచ్చినట్టు ఆ ఉల్లినే మళ్లీ రూ.25కే అమ్మాల్సి వచ్చింది. అయితే అవి కూడా ప్రస్తుతం దొరక్కపోవడంతో గత నెల 27నుంచి విక్రయాలు ఆపేశారు. సరకు లేదు అంటూ బోర్డులు పెట్టేశారు. మరోవైపు..రైతుబజార్లు లేని చోట్ల మార్కెట్ యార్డుల్లోనూ అమ్మేందుకు ప్రభుత్వం సిద్ధం కాగా మళ్లీ డిమాండ్ ఏర్పడడంతో ఇప్పుడు అక్కడా ఆపేశారు. ఇదిలా ఉంటే రైతుబజార్లకు రాయితీ ఉల్లి లేకపోవడంతో జనం రావడం మానేశారు. బహిరంగ మార్కెట్‌లో ప్రస్తుతం కేజీ ఉల్లి రూ.100కి దొరుకుతుండగా, రైతుబజార్లలో రైతులు తెచ్చిన ఉల్లి రూ.60, బయటి ఉల్లి రూ.77కే అమ్ముతున్నారు. ఇదిలా ఉంటే డిమాండ్ నేపథ్యంలో కేపీ ఉల్లినే భారీగా దిగుమతి చేసుకుని రైతుబజార్లలో కేజీ రూ.15కే అమ్మేందుకు తాజాగా ప్రభుత్వం నిర్ణయించింది.

ఏ బోర్డు ఉంటే ఆ రకం: ఉల్లికి రాన్రాను డిమాండ్ పెరిగిపోతుండడంతో ఇకనుంచి రెండు రకాల సరకును అందుబాట్లో ఉంచనున్నారు. వాటిలో కేపీ ఉల్లి రూ.15కి, షోలాపూర్, ఈజిప్ట్, టర్కీ తదితర రకాలను రాయితీపై కేజీ రూ.25కి విక్రయించనున్నామని మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. జనానికి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఏ రకం ఉల్లి వస్తే ఆ రకం దొరుకుతుందని రైతుబజార్లలో బోర్డులు కూడా వేలాడదీయనున్నారు. రేషన్ కార్డు ఆధారంగా చేసుకుని ఓ కుటుంబానికి కేజీ, మూడ్రోజుల గడువుకు కేజీ అన్నట్టు సరఫరా చేస్తామని, ఒకేకుటుంబం పలుమార్లు రావడం, రేషన్ కార్డులనూ మార్ఫింగ్ చేయిస్తుండడం తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని జనం సహకరించాలని కోరుతున్నారు.



లీడర్ సంచలన వార్తా పత్రిక

విశాఖపట్నం సిటీ

విశాఖపట్నం | గురువారం 2-1-2020

ఏపీపీటీడీగా మారిన ఆర్టీసీ

సంబరాలు చేసుకున్న కార్మికులు, అధికారులు

మానవహారంగా మంత్రి ముత్తంశెట్టికి స్వాగతం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రభుత్వ రంగ సంస్థగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్డు రవాణాసంస్థను (ఏపిఎస్ఆర్‌టిసీ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటుగా (ఎపిపిటిడి) విలీనం చేసినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం పట్ల అధికారులు, ఉద్యోగులు సంబరాలు చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం మద్దిలపాలెం డిపోవద్ద ఆర్టీసీ యాజమాన్యం, అధికారులు హర్షం వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఆర్టీసీని పూర్తిగా ఎపిపిటిడిని గా ప్రభుత్వం విలీనం చేయడం ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులును ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తు జీతాభత్యాలు చెల్లింపులుతో పాటు అన్నిరకాల రాయితీలుతో పాటు అన్నిసౌకర్యాలు కల్పించాలని నిర్ణయం తీసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేసాయి. బుధవారం డిపోవద్ద రాష్ట్రమంత్రి అవంతి శ్రీనివాస్, వియంఆర్‌డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, ఉత్తర నియోజకవర్గ శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, జేసీ, ఆర్టీసీ ఆర్ఎం, డివిఎం, డిపో మేనేజర్ ఈ సంబరాలలో పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మత్తుంశెట్టిశ్రీనివాస్‌కు అన్నిడిపో కార్మికులు మానవహారంగా ఎర్పడి తమ ఆనంధాన్ని వ్యక్తం చేసారు.

రసరమ్యంగా పౌరాణిక పద్య నాటకాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కురుక్షేత్రంలోని ముఖ్య సన్నివేశాలతో కూడిన పౌరాణిక పద్య నాటక ఘట్టాల ప్రదర్శన రసరమ్యంగా సాగింది. పద్య నాటక ప్రియులను ఆద్యంతం కట్టిపడేస్తు తన్మయత్వానికి గురిచేసింది. ఉత్తరాంధ్రాలోని ప్రముఖ పద్య నాటక కళాకారుల హావ భావాలు, పాత్రల్లోని హావ భావాలతో పరకాయ ప్రవేశించి ప్రదర్శించిన పౌరాణిక నాటక ఘట్టాలతో కళాభారతి ఆడిటోరియం హొరెత్తింది. ఉత్తరాంధ్రా పౌరాణిక కళాకారుల సంక్షేమ సంఘ తృతీయ వార్షికోత్సవ సందర్భంగా బుధవారం కొత్త సంవత్సరాన ఆంధ్ర ప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పౌరాణిక పద్య నాటకాల్లో పాల్గొని ముఖ్య ఘట్టాలను ప్రదర్శించారు. ఉత్తరాంధ్రా మూడు జిల్లాల నుంచి ప్రముఖ నాటక కళాకారులు బృందాలుగా వచ్చి విభిన్న ఘట్టాలను ప్రదర్శించారు. కురుక్షేత్రంలోని పలు ఘట్టాలు చిమ్మ శ్రీనివాసరావు, పార్వతీశం, నాగరాజు, విజయసారధి, డిఎస్పీ రావు, గంట్ల శ్రీనుబాబుతో కూడిన పలువురు కళాకారులు ప్రదర్శనలు ఇచ్చి సమ్మోహపరిచారు. వాయిద్యాలకు ధీటుగా పద్యాలను ఆలపించి ప్రదర్శనను రక్తి కట్టించారు. ఎందరో పౌరాణిక నాటక ప్రియులను ఈ ప్రదర్శన పరవశుల్ని చేసింది. పౌరాణిక నాటకాలు మనుగడ కోల్పోతున్న తరుణంలో ఉత్తరాంధ్రా కళాకారుల సంఘం ఈ ప్రదర్శన ఇవ్వడం అభినందనీయం. ఉత్తమ ప్రతిభ చూపిన కళాకారులతోపాటు ప్రదర్శనలో పాల్గొన్నవారిని సముచిత రీతిలో సత్కరించారు. ఈ ముగింపు కార్యక్రమానికి శారదాపీఠాధిపతి స్వరూపానం దేంద్రసరస్వతి మహాస్వామి, రాష్ట్రమంత్రి ఎం.శ్రీనివాసరావు, పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ, వీఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ హాజరవుతారని నిర్వాహకులు తెలియజేసారు.

31వ వార్డులో సచివాలయ ఏర్పాటుపై రగడ

స్థానికులు, జీవీఎంసీ సిబ్బంది వాగ్వాదం

ప్రత్యామ్నాయ భవనం కేటాయించాలని రజకుల డిమాండ్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: నగరంలో 31వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వార్డు సచివాలయాల విషయంలో చాకలిపేట స్థానికులు, జీవీఎంసీ సిబ్బంది మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కాగా విషయానికి వస్తే.. ఈ ప్రాంతంలో ఉన్న రజక సామాజిక భవనం ఖాళీ చేయించి ఇక్కడ సచివాలయం ఏర్పాటు చేయాలని జీవీఎంసీ నిర్ణయం కాగా దీనిపై స్థానికులు వ్యతిరేకించారు. ఈ స్థలం ఎన్నో ఏళ్ళుగా తమకు దానంగా ఇచ్చారని..గతంలో వాసుపల్లి గణేష్ కుమార్ ఎమ్మెల్యే నిధులుతో సామాజిక భవనాన్ని నిర్మించారన్నారు. కాగా అప్పటి నుండి నేటి వరకు పట్టణ, పేదరిక నిర్మూళన సంస్థ ఉచితంగా మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణ, బ్యూటిషియన్, ఫ్యాషన్, వంటి శిక్షణలు అందిస్తూ మహిళా సాధికారితకు కృషి చేస్తోన్నారని స్థానికులు వెల్లడించారు. అయితే ఇప్పుడు ఆకస్మికంగా జీవీఎంసీ సిబ్బంది ఎటువంటి నోటిసులు ఇవ్వకుండా ఖాళీ చేయమనడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నస్తున్నారు. జీవీఎంసీ కమిషనర్ సృజనా, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, సంఘటన స్థలానికి చేరుకుని విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సుమారు 205 రజక కుటుంబాలు జీవిస్తున్నాయని, వీరికి ఆసరాగా మహిళలకు శిక్షణలు అందిస్తూ తోడ్పాడు అందిస్తున్న పట్టణ, పేదరిక నిర్మూళన సంస్థను ఉన్న ఫలంగా తొలగిస్తే వీరి గతి ఏమిటని ప్రశ్నంచారు. 40 మిషన్లు ఈ భవనంలో వున్నాయని, వీటన్నింటికీ ప్రత్యామ్నాయంగా భవనం ఏర్పాటు చేసి, ఖాళీ చేయించాలని కోరారు. ఈ విషయంపై జీవీఎంసీ కమిషనర్ సృజనా స్పందిస్తూ ఖచ్చింతగా నిర్ణయం తీసుకుని తెలియజేస్తామని, మహిళా సాధికారితకు పెద్ద పీట వేస్తామని తెలిపారు. కాగా జీవీఎంసీ అధికారులు, పోలీసులు ప్రాగ్బలంతో స్థానికులు మద్య వాగ్వాదం జరిగింది. సామాగ్రి బయట విసిరేస్తామని కాస్తా ఘాటుగా చెప్పడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత శిక్షణ అందిస్తున్న పట్టణ పేదరిక నిర్మూళన సంస్థ ప్రతినిధి శ్రీదేవి ఊరులో లేరని ఆమె బుధవారం సాయంత్రం వస్తారని అంతవరకు సమయం ఇవ్వాలని ఫోన్‌లో శ్రీదేవి అధికారులను కోరారు. కాగా మంగళవారం జీవీఎంసీ సిబ్బంది ఇచ్చిన వార్నింగ్ ప్రకారం బుధవారం ఉదయం సామాజిక భవనంలో వున్న సామాగ్రిని పోలిసుల సహాయంతో ఖాళీ చేయించి, లారీలో తీసుకునివెళ్ళిపోయారు.

వైసీపీ నేతలకు 'కందుల' శుభాకాంక్షలు



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: కందుల నాగరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, వైసీపీ నాయకులు కందుల నాగరాజు బుధవారం వీఎంఆర్‌డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్‌రావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛం అందజేసి ప్రజాసేవలో నిరంతరం ఉంటూ మరిన్ని ఉన్నత పదవులు అదరోహించాలని కోరుతూ ద్రోణంరాజుతో పాటు ఎంపీ ఎంవీవీ సత్యన్నారాయణ, వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణలకు దుశ్శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయాలు మేరకు వైసీపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తూ ప్రజలకు సేవ చేస్తానని కందుల నాగరాజు తెలియజేశారు.

8న ఆటోల బంద్

పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆటో యూనియన్ (సిటూ, ఏఐటీయూసీ) నాయకులు



డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక, వ్యతిరేక విధానాలకు నిరసనగా అఖిలపక్ష కార్మిక సంఘాలు, ఉద్యోగ ఫెడరేన్లు ఆధ్వర్యంలో ఈ నెల 8న అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని ఏపీ ఆటో ట్రాలీ డ్రైవర్స్(సిఐటీయూ), ఏపీ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శిలు ఆర్.వి. నరసింహరావు, జి. వామనమూర్తి పిలుపునిచ్చారు. ఈ మేరకు సిఐటీయూ కార్యాలయంలో బుధవారం సమ్మె పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రెండోవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికులకు నష్టం చేసే విధానాలను అవంభిస్తుందన్నారు. నూతన రోడ్డు రవాణా భద్రత చట్టం పేరుతో మోటర్ వెహికల్ చట్టం సవరణ ద్వారా విపరీతంగా పెనాల్టీలను, చలానా ఛార్జీలను, ఇన్సూరెన్స్ ప్రీమియంలను పెంచిందన్నారు. ప్రమాదం జరిగితే ప్రమాదానికి కారణాన్ని పరిశీలించకుండా డ్రైవర్‌నే బాధ్యుని చేయడం ఎంత వరకు సమంజస మన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకి పెంచి ప్రజలపై మో యలేని భారాలు మోపుతున్నారని విమర్శించారు. ఆటో కార్మికులపై విపరీతంగా పెంచిన ఫీజులు, పెనాల్టీలు రద్దు చేయాలన్నారు. ఇందనం స్పేర్ పార్టులపై పెంచిన ధరలు, థర్డ్‌పార్టీ ఇన్సూరెన్స్‌లను తగ్గించాలని, తదితర డిమాండ్‌లను తక్షణమే పరిష్కరించాలని కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కె. సత్యనారాయణ, డి. అప్పలరాజు, ఎస్.కె.రెహ్మాన్, పాల్గొన్నారు.

అప్పన్న సన్నిధిలో మంత్రి ముత్తంశెట్టి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు బుధవారం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం వేదపండితులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి వేదఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ ఈవో ఎం వెంకటేశ్వరరావు స్వామి ప్రసాదం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

సింహాద్రి నాధుడు.. ఆలయ చందనోత్సవం కమిటీ మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మంత్రి కి. నోట్ పుస్తకాలు, విజేఫ్ డైరీ, క్యాలెండర్ అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

'శ్రీదేవి ఛానల్' నూతన సంవత్సర వేడుకలు



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: బిర్లా జంక్షన్‌లోని శ్రీదేవి ఛానల్ ప్రధాన కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనముగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఛానల్ ఎండి ఇసుకపల్లి రామకృష్ణంరాజు విచ్చేసి కేక్ కట్ చేసి సిబ్బందికి పంచారు. ఈ సందర్భంగా చానెల్ ఎండి మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ఖాతాదారులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు సిబ్బందికి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం 2020లో రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. 'రాష్ట్ర ప్రజలందరికీ నా హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు. 2020 సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని మనసారా దేవుడిని కోరుకుంటున్నాను అని రాష్ట్రానికి, ప్రజలకూ ఈ సంవత్సరం అద్భుతమైన ఏడాదిగా ఉండాలని ఆకాంక్షిస్తున్నన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఎడిటర్, పి సత్యనారాయణ రాజు, ఎస్‌డివి న్యూస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలల చైతన్యమే దేశ అభివృద్ధికి మూలం

జిల్లా ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి



మల్కాపురం న్యూస్‌లీడర్: బాలల చైతన్య దేశ అభివృద్ధికి మూలమని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపియస్ భాగ్యలక్ష్మి అన్నారు మల్కాపురం జీవీఎంసీ 48వ వార్డు. సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (యూనిసెఫ్) సంయుక్త ఆధ్వర్యంలో కౌమర బాలల సాధికారత కార్యక్రమం నిర్వహించారు. పీర్ లీడర్లు నిర్వహించిన అవగాహన సదస్సులో ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా పాల్గొని ఇపిఎస్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కౌమర ప్రాయం మరియు ఎదుగుదలలో వచ్చే మార్పుల పై బాల్యవివాహాలు. బాలకార్మిక వ్యవస్థ. బాలల అక్రమ రవాణా మరియు బాలల పై జరుగుతున్న హింస మొదలైన అంశాలపై పీర్ లీడర్లు అవగాహన కలిగించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా శ్రీహరి పురం సరస్వతి విద్యా విహార్ పాఠశాలలో 8వ తరగతి మరియు తొమ్మిదవ తరగతి విద్యార్థులకు మరియు భాష్యం పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థులకు డిగ్రీ కళాశాల పీర్ లీడర్లు కే సాయి ప్రత్యూష. లావణ్య. స్వాతి. సిహెచ్ శ్వేత. సిహెచ్ భవాని. డి రమాదేవిలు పౌష్టికాహార ఆవశ్యకత మరియు పరిశుభ్రత కౌమర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి స్కూల్ ప్రిన్సిపాల్ అంగ రాజు. ఎకడమిక్ కోఆర్డినేటర్ పృధ్విరాజ్. భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ డి అరుణ్ కుమార్. అడ్మినిస్ట్రేషన్ శ్రీమతి ఎస్ నాగజ్యోతి పెద్ద సంఖ్యలో విద్యార్థులు జాతీయ సేవా పథకం అధికారి వై అనసూయ దేవి, పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి: సత్యాంజనేయ



మల్కాపురం, న్యూస్‌లీడర్

దేశ వ్యాప్తంగా జనవరి 8న చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాలని. ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె సత్యాంజనేయ మంగళవారం పిలుపునిచ్చారు. మల్కాపురం జీవీఎంసీ 49 వ వార్డు గ్రామ మండలి లో సిపిఐ నాయకులు గుడాల రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సార్వత్రిక సమ్మె గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా పాల్గుణ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె సత్యాంజనేయ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూతబడిన పరిశ్రమలను వెంటనే తెరిపించాలని కార్మిక హక్కులను కాపాడే విధంగా కార్మికశాఖను నడపాలని అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చర్యను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మిమిక హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాల్లో కార్మిక వ్యతిరేక మార్పులకు దారి తీస్తుందని అలాగే రైతులకు గిట్టుబాట్ను ధరలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని త్రిప్పి కొట్టే విధంగా జనవరి 8న జరగనున్న సమ్మెకు కార్మికులందరూ మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నూనెల సూరిబాబు. గండి అప్పారావు. జి కనకరాజు. ఆదారి జగదీష్. కనకరాజు, కార్మికులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇగ్నో అడ్మిషన్లు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) జనవరి 2020 కి గాను అందించే అన్ని సర్టిఫికేట్, డిప్లొమా, డిగ్రీ, పి.జి. కోర్సులలో ప్రవేశాలకి దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. సర్టిఫికేట్, డిప్లొమా, పి.జి.డిప్లొమా, డిగ్రీ, పి.జి. కోర్సులలో ప్రవేశాలకు చివరితేదీ 20.01.2020. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో అనగా ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదా వరి జిల్లా, యానాం లలో నివసించే అభ్యర్ధులు ఆన్లైన్ విధానంలో కింద ఇవ్వబడిన లింక్ క్లిక్ చేసి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. https://ignouad-mission. samarth.edu.in/ వివరాలకు ఉషోదయ జంక్షన్, ఎంవిపి కాలనీలో వున్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని 0891-2511200/300 ఫోన్ నంబర్స్ ద్వారా సంప్రదించవచ్చున్నారు. rcvisakhapatnam @ignou.ac.in ఈ మెయిలు ద్వారా సంప్రదించవచ్చున్నారు.

వీఎంఆర్‌డీఏ చైర్మన్‌కు శుభాకాంక్షలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వన్‌టౌన్‌లోని శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు వీఎంఆర్ డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, బండారు గజపతి స్వామి, దొడ్డు సత్తిబాబు, పోలవరపు అప్పలకొండ, దూడ రాజు నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

41వ వార్డులో సంబరాలు




విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జీవీఎంసీ పరిధిలోని 41వార్డు సుభాష్‌నగర్‌లో శ్రీ లక్ష్మీనారాయణ మహిళా మండలి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు 'ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బీవీ అప్పారావు విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు, పదవుల నేపథ్యంలో పిల్లలు తల్లిదండ్రులను ఒంటరిగా వదలి సుదూర ప్రాంతాలకు తరలి వెళ్లిపోతున్నారన్నారు. ఈ నేపథ్యంలో మానవ సంబంధాలు కొరవడుతున్నాయని చెప్పారు. ఆ ఒంటరి తనాన్ని భరించలేని వారు పలు సేవా, స్నేహ బృందాలను ఆశ్రయిస్తున్నారన్నారు. ఈ వేడుకల్లో విజయనగరానికి చెందిన కొణతాల దుర్గమ్మ, చెల్లయ్య, కాళ్ల ఈశ్వరరావు, లక్ష్మి, భీశెట్టి సీతారత్నం, భీశెట్టి రాము, బీశెట్టి జగ్గయమ్మ, బీశెట్టి నూకరత్నం కాళ్ల పార్వతమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎపి ట్రాన్స్‌కో ఎఈ అడారి హేమతార, మండలి అధ్యక్షురాలు బీశెట్టి భవాని, కంచరపాలెం సిద్ధార్ధనగర్ శ్రీ గౌరి సేవాసంఘం అధ్యక్షులు దాడి సూర్యప్పారావు, మాజీ అధ్యక్షులు కొణతాల సూర్యనారాయణ, వెలగ పద్మావతి పాల్గొన్నారు.

42వ వార్డులో నూతన సంవత్సర వేడుకలు



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: జీవీఎంసీ42వ వార్డు శాకేతపురంలో వార్డు పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలోనూతన సంవత్సర వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై పార్టీ శ్రేణుల సమక్ష ములో కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వార్డు నాయకులు, మహిళలు పరస్పరం కేకు తినిపించుకుని ఉల్లాసంగా నూతనసంవత్సర వేడుకులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ఈ నూతన సంవత్సరంలో గతజ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ నూతన సంవత్సరంలో ఆనందసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యదర్శి మాజీమార్కెటింగ్ వైస్ చైర్మన్ పూసపాటి బలబద్రరాజు, నగర కార్యదర్శి మందలపు వాసు దేవరావు, ఉపాధ్యక్షులు మరిచెర్ల శ్రీను, అప్పారావు, సరస్వతమ్మ, మహిళా నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

రాజధాని ప్రకటనపై స్వామీజీతో చర్చ



విశాఖపట్నం న్యూస్‌లీడర్ : అమరావతి రాజధానిపై చర్చ, అమరావతి రైతులు పోరాటం, రాష్ట్రంలో అనాలోచిత నిర్ణయాలపై ప్రజలు పడుతున్న ఇబ్బందులను శారదాపీఠాధిపతి శ్రీస్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి దృష్టికి తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి. రామ్ తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రామ్ స్వామీజీతో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తేనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని, అలాగే హిందూ సంప్రదాయాన్ని పూర్తిగా ఈ ప్రభుత్వం మంట కలుపుతోంది రామ్ వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి ఎవరైనా ఆటంకాలు కల్పిస్తే వారితో పోరాడుతానని అవసరమైతే రాష్ట్రం కోసం నా ప్రాణాలైనా అర్పించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. కొంతమంది స్వార్థానికి రాష్ట్ర ప్రతిష్టను తాకట్టు పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. అనంతరం విశాఖ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర మహాస్వామిజీ స్పందిస్తూ హిందూ సంప్రదాయాన్ని భ్రస్టు పట్టిస్తే ఎవరిని ఊరుకోనని హెచ్చరించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులను పొందారు.

ఏయూలో నూతన సంవత్సర సంబరాలు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఆంధ్ర విశ్వకళాపరిషత్ ప్రాంగణంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆంధ్ర విశ్వకళాపరిషత్ రిజిస్ట్రార్ పివిజిడి ప్రసాదరెడ్డి, స్టూడెంట్స్ హాస్టల్స్ డీన్ ప్రొఫెసర్ పాండు రంగారెడ్డి అతిథులుగా విచ్చేసారు. అనంతరం కేక్ కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకళాపరిషత్ సిబ్బంది, విద్యార్థులు, స్కాలర్ తదితరులు పాల్గొన్నారు.



'వేద' గ్రూప్ క్యాలెండర్ ఆవిష్కరణ



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: నూతన ఏడాది 2020 వేద గ్రూపు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్ర మం మర్రిపాలెం పంజాబ్ హొ టల్ జంక్షన్ శుభం కల్యాణ మం డపంలో జరిగింది .ఈ మేరకు వేద గ్రూప్ సిఇఓ గోవిందరావు విచ్చేసి క్యాలెండర్ ఆవిష్కరణ చేపట్టారు .ఈ వ్యవస్థ ప్రారంభించి నాలుగేళ్ల వ్యవధి కాలంలో ఏడాది చివరి రోజున మా సిబ్బంది సమక్షంలో కాలెండర్ ఆవిష్కరిస్తా మని ఈ సందర్భంగా పేర్కొన్నా రు. అదే విధంగా సిబ్బంది కు టుంబ సభ్యుల సమక్షంలో వారితో ఏడాదిలో ఒకరోజు సంతోషంగా గడిపే విధముగా ఈ తరహా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా వచ్చే ఏడాది మా వ్యవస్థలో సుమారు 100 మంది సిబ్బందికి పైగా వారితో సమావేశం ఏర్పరచి నూతన సంవత్సర వేడుకలు జరుపుతామన్నారు ఈ సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం కేక్ కట్ చేసి సిబ్బందికి పంచి పెట్టారు. కార్యక్రమంలో వేద గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ బి హేమ, ఈ ఓ ఎన్ దేవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కోటి ఆశలతో..!

కాలం ఎపుడూ ఒక్కటే. దానికి ముక్కలు లేవు. చీలికలు పేలికలు అంతకంటే లేవు. అది నిరంతర ప్రవాహం. కాలానికి తెలుసు తనది ఆగని పయనమని, సాగడమే తనకు తెలుసునని. ఆ పరుగు, వేగం యుగాల నాటిది. దానిని అందుకోవడం మానవుడికి అసాధ్యం. అందుకే ఎక్కడికక్కడ ముక్కలు చేసుకుంటున్నాడు. అది తన సౌకర్యం కోసం. తన సౌలభ్యం కోసం. అలా సెకన్లు, నిముషాలు, గంటలు, రోజులూ, వారాలు, నెలలూ, సంవత్సరాలు. ఈ కాల విభజన మనిషిది. ప్రతీ విభజనలోనూ తన ఆశలను కూడా చూసుకుంటాడు. రేపటి కోసం ఆరాటపడతాడు. అలా ఏ ఏటికి ఆ ఏడు కొత్త సంవత్సరాలు వస్తూంటాయి. కాలం పరుగుకు అది నిదర్శనంగా ఉంటుంది. కేలండర్‌లో పన్నెండు నెలలూ గిరగిరా తిరిగేస్తూంటాయి. కాలం ఆకలికి అది అచ్చమైన ఉదాహరణగా ఉంటుంది. ఆ విధంగా చూసుకుంటే కొత్త సంవత్సరం వచ్చిన ప్రతీ సారీ కోరికల చిట్టాతో మానవుడు తయారైపోతూంటాడు. గతించిన కాలం కంటే వచ్చే కాలం తనకు మేలు చేస్తుందని, మేలిమి బంగారంగా మెరిపిస్తుందని కూడా తలపోస్తుంటాడు. ప్రపంచమంతా వందల కోట్ల జనాభాగా మానవాళి ఉంది. దానితో పాటు, 84 లక్షల జీవరాశులు కూడా ఉన్నాయి. అన్నీ కూడా బాగుంటేనే ప్రపంచం నడుస్తుంది. ఏ కాలమైనా కూడా ఈ చక్రం ఆగకూడదు. భూ మండలం మీద మనిషి ఒక్కటే కాదు, సమస్త జీవాలు కూడా ఉన్నాయి. అలాగే, గాలి, నీరు, భూమి అంతా జీవం పోయడానికే ఉన్నాయి. వాటిని కాపాడుకోవాలి. అందరూ బాగుండాలన్న సమిష్టి దృక్పథంలోనే మనిషి జీవితం కూడా ముడిపడిఉంది. అంతే తప్ప నేను ఒక్కడినే బాగుండాలన్న దురుద్దేశం మంచిది కాదు. ఆ విధంగా మనిషి ఆలోచనలు సాగిపోవాలి. కాలంతో పోటీ పడేలాగ మనిషి ఎదగాలి. సానుకూలంగా ఉండాలి. ప్రతీదీ మన మంచి కోసమే అని భావించాలి. అందరూ మనవారేనని తలపోయాలి. మానవాళి ఒక్కటే, ఇంకా చెప్పాలంటే సమస్త జీవజాలంతో కలసి జీవులంతా ఒక్కటే. ఈ ఆలోచన ప్రతీవారిలో కలగాలి. కాలం అనే ప్రవాహంలో ఒక అలగా మనిషి జీవితం ఉంటుంది. కాలం ఆగదు కానీ మనిషి ప్రయాణం ఎక్కడో మొదలుపెట్టి మరెక్కడో ఆగిపోతుంది. ఈ పరిస్థితులలో మానవాళి అందరూ ఒక్కటేనన్న దృక్పథం అలవరచుకోవాలి. ప్రాంతీయ భావాలు, సంకుచిత కుల మత విభేదాలు వంటివి మనిషి మనిషినీ విభజిస్తున్నాయి. లేని పోని వివాదాలతో గాయాలను చేసుకుంటున్నారు.. వాటిని పెంచి పెద్ద చేసుకుంటున్నారు. చివరికి మనిషి తనకు తాను కాకుండా పోతున్నాడు. ఆధునిక సామాజిక విప్లవంతో, సాంకేతిక సమాచార రంగంలో మనిషి తాను ఎక్కడ ఉన్నాడో కూడా తెలియనంతగా మసలుతున్నాడు. వాటిని కాస్తా పక్కన పెట్టి మంచితనం, మనిషితనం అలవరచుకోవాలి. కొత్త ఏడాదిలోనైనా ఆ దిశగా ఆలోచనలు చేయాలి. మనిషి విశ్వ మానవుడు కావాలి. లోక కళ్యాణం కోసం ప్రపంచం అంతా ఒక్కటిగా చేతులు కలపాలి. భూమండలాన్ని ఆవరించి ఉన్న ద్వేషాన్ని పారద్రోలి ప్రేమను నింపాలి. అపుడు ప్రతీ ఏడాది మంచిగానే ఉంటుంది. ప్రతీ రోజూ పండుగగానే ఉంటుంది.




హర్యానా దుష్యంత్‌కు ఇబ్బందులు తప్పవా..!

సంకీర్ణ సర్కార్ ఏర్పాటు చేయడం, వాటిని కొనసాగించడం, అయిదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేయడం ఒక కళ. ఇందుకు ఎంతో ఓర్పు, నేర్పు, సహనం, సంయమనం వంటి లక్షణాలు అవసరం. ఇవి కొరవడితే వాటి భవిష్యత్ మూణ్ణాళ్ల ముచ్చటే అవుతుంది. 1977లో జనతాదళ్, 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలోని నాయకుల మధ్య ఇలాంటి తెలివిడి కొరవడినందువల్లే అవి పేకమేడల్లా కూలిపోయాయి. ఇక రాష్ట్రాల్లో ఇలాంటి ఉదాహరణలకు లెక్కేలేదు. కేవలం రాజకీయ అవసరాలేకాక, ఒకింత సిద్ధాంత సారూప్యం, భావజాలం వివిధ పార్టీల నాయకుల మధ్య ఉన్నప్పుడే సంకీర్ణ సర్కార్లు విజయవంతమవుతాయి. భారతీయ నాయకుల్లో అలాంటి పరిపక్వత, పరిణితి ఇంకా రాలేదనే చెప్పవచ్చు. అందువల్లే సంకీర్ణ సర్కార్లలో ఆరంభం నుంచి అసంతృప్తి రాజ్యమేలుతుంటుంది. ఇందుకు హర్యానా, మహారాష్ట్రలోని సంకీర్ణ సర్కార్లే నిదర్శనమని చెప్పవచ్చు. తాజాగా హర్యానాలో రెండు నెలల క్రితం ఏర్పాటైన బీజేపీ, జేజేపీ సంకీర్ణ సర్కార్‌లో లుకలుకలు ప్రారంభమయ్యాయి. ఈ విభేదాలు రెండు పార్టీల మధ్యనే కాకుండా బీజేపీ మిత్రపక్షమైన జేజేపీలో ఏర్పడటం విశేషం. సాధారణంగా తమకు తగినన్ని మంత్రి పదవులు కేటాయించలేదని, ప్రాధాన్యం గల శాఖలు ఇవ్వలేదని చిన్న పార్టీలు అసంతృప్తి వ్యక్తం చేయడం సహజం. కానీ ఈసారి హర్యానాలో బీజేపీ మిత్రపక్షమైన జన నాయక్ జనతా పార్టీ (జేజేపీ)లో అసమ్మతి గళం తీవ్రంగా విన్పిస్తుంది. పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి దుష్యంత్‌చౌతాలాపై పార్టీ ఉపాధ్యక్షుడు రామ్‌కుమార్ గౌతమ్ ధ్వజమెత్తడం విశేషం. మొన్నటి ఎన్నికల్లో నర్నేడ్ స్థానం నుంచి అసెంబ్లీకి ఎన్నికైన ఆయన దుష్యంత్ చౌతాలా ఏకపక్ష వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు. పార్టీని పట్టించుకోవడం లేదని, పదవులన్నీ దుష్యంత్ చౌతాలే ఒక్కరే అనుభవిస్తున్నారని, ఇతరులకు అవకాశం ఇవ్వ డం లేదని పేర్కొన్నారు. మొన్నటి ఎన్నికల్లో జేజేపీ పది స్థానాలను గెలుచుకున్న సంగతి తెలిసిందే. 40 సీట్లలో స్థానాల్లో ఏకైక అతి పెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ చివరి నిమిషంలో జేజేపీ మద్దతుతో సంకీర్ణ సర్కార్ ను ఏర్పాటు చేసింది. మాజీ ఉప ప్రధాని దేవీలాల్ మునిమనవడైన దుష్యంత్ చౌతాలా ఒప్పందంలో భాగంగా ఏకంగా ఉప ముఖ్యమంత్రి పదవిని పొందారు. అంతే కాకుండా కీలకమైన పది మంత్రి పదవులను పొందారు. రెవెన్యూ, ఎక్సైజ్, గ్రామీణాభివృద్ధి, పన్నులు, పంచాయతీ రాజ్, పరిశ్రమలు, వాణిజ్యం, ప్రజా పనులు, పౌరసరఫరాల శాఖ, కార్మిక ఉపాధి కల్పన, పునరవాస తదితర పదవులను దుష్యంత్ చౌతాలకు అప్పగించారు. అంటే హెూం, ఆర్థికం తప్ప అన్నీ ఇతర కీలక శాఖలకు దుష్యంత్ చౌతాలా సారధిగా ఉన్నారు. తాను మంత్రివర్గంలో చేరుతున్న సంగతి కనీసం పార్టీకి కూడా తెలియదని రాజ్ కుమార్ గౌతమ్ ధ్వజమెత్తారు. గుర్‌గావ్ లోని ఓ షాపింగ్ మాల్ లో దుష్యంత్ చౌతాలా ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. తొలుత కాంగ్రెస్ కు మద్దతిచ్చే అవకాశం ఉందని పార్టీకి చెప్పి రాత్రికి రాత్రి ప్లేటు ఫిరాయించారని, అధిక మంత్రి పదవుల కోసమే దుష్యంత్ చౌతాలా స్వార్థపూరితంగా వ్యవహరించారని గౌతమ్ ఆరోపించారు. చౌతాలా ఏకపక్ష వైఖరికి నిరసనగా రామ్ కుమార్ గౌతమ్ పార్టీ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. పార్టీలో అంతర్గత విభేదాల తీవ్రతకు ఈ సంఘటన నిదర్శనమని చెప్పవచ్చు. ముందుగా పార్టీ చర్చించుకున్న మేరకు పార్టీ ఎమ్మెల్యే అనూప్ ధనాక్ కు సహాయ మంత్రి పదవి కేటాయించారు. మరో కేబినెట్ పదవిని పార్టీకి కేటాయించాల్సి ఉంది. దానిపై ఇంతవరకూ ఎలాంటి ముందడుగు పడలేదు. ఈ విషయంపై దుష్యంత్ చౌతాలా స్పందించడం లేదు. ఇక అనూప్‌కు కేటాయించిన శాఖ కూడా అప్రధానమైనది. ఆయనకు కార్మిక, ఉపాధి కల్పన శాఖతో పాటు ప్రాధాన్యత లేని ఆర్కియాలజీ మంత్రిత్వ శాఖను కేటాయించారు. దీనిని రామ్ కుమార్ గౌతమ్ తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు. తన పదవిలోనే దుష్యంత్ సంతృప్తికరంగా ఉన్నారని, ఇతర ఎమ్మెల్యేల గురించి, వారికి మంత్రిపదవులపై మాట్లాడటం లేదని పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఎమ్మెల్యే ఒకరు వ్యాఖ్యానించారు. తన వద్ద గల పది మంత్రిత్వ శాఖల్లో ఒక్కటి కూడా పార్టీ ఎమ్మెల్యేలకు ఇచ్చేందుకు సుముఖంగా లేరని ఆయన ఆరోపంచారు. ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసిన రామ్‌కుమార్‌గౌతమ్ ఆషామాషీ నాయకుడు కాదు. పార్టీ వ్యవస్థాపకుల్లో ఆయన కూడా ఒకరు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో నర్నేడ్ నియోజకవర్గంలో బీజేపీ దిగ్గజం, ఆర్థిక మంత్రి కెప్టెన్ అభిమన్యును గౌతమ్ ఓడించారు. గౌతమ్ వాదనను ఉపముఖ్యమంత్రి దుష్యంత్ చౌతాలా తోసిపుచ్చారు. సీనియర్ నాయకుడైన గౌతమ్ స్వార్థంతో వ్యవహరిస్తున్నారని ఎదురుదాడికి దిగారు. బీజేపీ రాష్ట్ర సుభాష్ బరాలాను ఓడించిన తమ పార్టీ నాయకుడు దేవేందర్ బాబ్లీ పదవుల కోసం కాకుండా పార్టీ కోసం పనిచేస్తున్నారని దుష్యంత్ చౌతాలా గుర్తు చేశారు. అంతిమంగా పార్టీలో అసంతృప్తిని, రామ్ కుమార్ గౌతమ్ రాజీనామాను దుష్యంత్ చౌతాలా తేలిగ్గా తోసి పుచ్చారు. అయితే ఒకసారి ఏర్పడిన అసంతృప్తి సెగ మొగ్గలోనే తుంచేయకపోతే అది దావానలమై దహించివేస్తుంది. రాజకీయ పార్టీలలో అగ్గి పుట్టాలే కానీ ఆరిపోవు. దానిని చక్కదిద్దుకోవడం అంటే నాయకత్వ దక్షతకు నిదర్శనంగా చూడాలి. మరి, నాయకత్వం సమర్థత ఇక్కడే బయటపడుతుంది. ఏ పార్టీలో అయినా భిన్నాభిప్రాయాలు సహజం. వాటిని ఏకోన్ముఖం చేసుకుని ముందుకు సాగిపోవాలి. అలా చేయగలిగిన వారే నాయకులుగా గుర్తింపు పొందుతారు. అటువంటి పార్టీలే కలకాలం జనంలో ఉంటాయి. మరి చూడబోతే ఏదో ఊపులో పార్టీ పెట్టి వచ్చినదే తడవుగా అధికారాన్ని అందుకున్న పార్టీలు పుబ్బలో పుట్టి మఖలో మాడి పోయే అవకాశాలే ఎక్కువగా ఉంటాయి. జేజేపీలో చేటుచేసుకున్న పరిణామాలు చూసుకుంటే మాత్రం రానున్న రోజులలో తగిన చర్యలు తీసుకోకపోతే ఇబ్బందులు తప్పవనిపిస్తోంది మరి.

> **తన పదవిలోనే దుష్యంత్ సంతృప్తికరంగా ఉన్నారని, ఇతర ఎమ్మెల్యేల గురించి, వారికి మంత్రిపదవులపై మాట్లాడటం లేదని పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఎమ్మెల్యే ఒకరు వ్యాఖ్యానించారు. తన వద్ద గల పది మంత్రిత్వ శాఖల్లో ఒక్కటి కూడా పార్టీ ఎమ్మెల్యేలకు ఇచ్చేందుకు సుముఖంగా లేరని ఆయన ఆరోపంచారు. ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసిన రామ్‌కుమార్‌గౌతమ్ ఆషామాషీ నాయకుడు కాదు. పార్టీ వ్యవస్థాపకుల్లో ఆయన కూడా ఒకరు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో నర్నేడ్ నియోజకవర్గంలో బీజేపీ దిగ్గజం, ఆర్థిక మంత్రి కెప్టెన్ అభిమన్యును గౌతమ్ ఓడించారు. గౌతమ్ వాదనను ఉపముఖ్యమంత్రి దుష్యంత్ చౌతాలా తోసిపుచ్చారు. సీనియర్ నాయకుడైన గౌతమ్ స్వార్థంతో వ్యవహరిస్తున్నారని ఎదురుదాడికి దిగారు. బీజేపీ రాష్ట్ర సుభాష్ బరాలాను ఓడించిన తమ పార్టీ నాయకుడు దేవేందర్ బాబ్లీ పదవుల కోసం కాకుండా పార్టీ కోసం పనిచేస్తున్నారని దుష్యంత్ చౌతాలా గుర్తు చేశారు.**

చిన్న కథ



నూతన సంవత్సర శుభాకాంక్షలతో.... హేమ హెల్పింగ్ హ్యాండ్స్

హేమ 2019 డిసెంబర్ 31 రాత్రి ఫ్రెండ్స్ తో కలిసి పాత సంవత్సరానికి వీడ్కోలు, కొత్త సంవత్సరానికి స్వాగతం అనే సరదా సరదా కార్యక్రమంలో ఎంజాయ్ చేసింది. హేమ క్లోజ్ ఫ్రెండ్ లత ఇంటిమీద టెంట్ వేయించి లైటింగ్, సౌండ్ సిస్టం లాంటివి భారీగా అరేంజ్ చేశాడు లత ఫాథర్. లత మదర్ కూడా లత కోరినట్లే స్నాక్స్, డ్రింక్స్ లాంటి డైట్ తో విందు ఏర్పాట్లు చేసింది. మొత్తానికి ఫ్రెండ్స్ ఎవ్వరి దగ్గరా ఒక్క రూపాయి కూడా కలెక్ట్ చెయ్యకుండా ఖర్చు అంతా పేరెంట్స్ తోనే పెట్టించింది లత.

లత ఇంటికి వెళ్లే ముందు, ఎందుకైనా మంచిదని ఒక వందరూపాయలు పౌచ్ లో ఉంచుకుందామని అడిగినా హేమ తల్లి ఇవ్వలేదు "అసలు డబ్బులెందుకే నీకు అంతా లతే చూసుకుంటాది అంటున్నావుకదా పైగా మీ నాన్నకి నైట్ పార్టీలని తెలిసిందనుకో అసలు పర్మిషన్ ఇవ్వరు,డబ్బులు గిబ్బులు అనకుండా సైలెంట్ గా లత ఇంటికెళ్లి వచ్చేయ్, నేను నాన్నతో ఏదోఒకవిషయం చెప్పేసి మేనేజ్ చేస్తాను" అని చెప్పి ఒప్పించి పంపింది హేమ తల్లి.

"అసలు లత పేరెంట్స్ కన్నా మా పరెంట్సే బాగా డబ్బున్న వారు అని అందరూ అంటుంటారు. ఇక మా పేరెంట్స్ చూస్తే మహా పిసనార్లు, ఒక్క రూపాయి కూడా వేస్ట్ కాకూడదని రూల్స్ పెడతారు" అని మనసులో తన పేరెంట్స్ మీద నెగిటివ్ సెన్స్ పెట్టుకుంది హేమ.

జనవరి ఒకటి 2020 ని అందరూ ఘనంగా జరుపుకున్నా రు. హేమ లత ఇంటినుండి వచ్చిన వెంటనే "స్నానం చేసుకో... బడికి వెళ్ళాలి కదా" అని హేమతో అంది తల్లి. "హేమా మీ టీచర్స్ కి ఇవ్వడానికి ఏవైనా బొకేలు తీసుకుంటావా, ఖర్చు ఎక్కువ కాకూడదు వెరీ సింపుల్ గా ఉండాలి"అని అన్నాడు నాన్న.

హేమ కోపాన్ని ఆపుకోలేక "అమ్మ స్నానం చేసి గుడిగోపురాలు అంటుంది, నాన్న బడి, బొకేలు అంటాడు. మా మిగతా ఫ్రెండ్స్ లా ఒక పార్టీ ఫంక్షన్, టూరు ఊరూ లేదు నాకు, మా ఫ్రెండ్స్ అందరికన్నా మనమే డబ్బున్న వాళ్ళము అయినా అందరికన్నా మనమే పిసనారి వాళ్ళం ఛీ చిరాకేస్తుంది" అని అంది దురుసుగా.

"హేమా...! నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడకు నిజాలు తెలిస్తే నువ్వే బాధపడతావు, మా మీద నెగిటివ్ గా ఆలోచించడం నీకు అలవాటుగా మారిపోయింది"అని అంది తల్లి హేమ వైపు గుర్రుగా చూస్తూ.

"సరి, సరే హేమాని ఏమీ అనవద్దు...., హేమా నువ్వు ఈ రోజు స్కూల్ కి వెళ్లవద్దు, కానీ నేనూ, అమ్మా కలసి ఒక పార్టీకి వెళ్తున్నాం అక్కడికి రా...ముందు వేగంగా బయలుదేరు" అని అన్నాడు హేమ తండ్రి. హేమ మరో మాట అనకుండా,బయలుదేరి అమ్మానాన్నలతో కలిసి కారులో ప్రేమ సమాజానికి చేరుకుంది. అక్కడ హేమ హెల్పింగ్ హాండ్స్ అన్న ప్లెక్సీ, దానిపై హేమ ఫోటో పక్కన తలిదండ్రులు ఫోటోలు ఉన్నా యి. హేమ ఆశ్చర్యపోయింది. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ అనాథ పిల్లలకు వృద్ధులకు తన తలిదండ్రులు, సుమారు ఐదు లక్షల రూపాయలు విలువైన బట్టలు,పుస్తకాలు, దుప్పట్లు బెడ్ షీట్స్ ,కంచాలు, పౌష్టికాహారం పంచుతున్నారు అని తెలుసుకుంది హేమ.


"అమ్మా ఈ విషయం నాకు ముందే చెప్పలేదేమి"అని అడిగింది హేమ తల్లిని

"నువ్వు పుట్టినరోజు నుండే మీ నాన్న ఈ సమాజానికి నీ పేరిట గుప్త దానాలు చేస్తున్నారు, అందుకే ఇంట్లో ఖర్చులు తగ్గించుకొని వీరికి విరాళం ఎక్కువ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి జనవరి ఫస్ట్ కీ ఇలాగే జరుగుతుంది ఇక్కడ కార్యక్రమం, అయితే నీకు ఇప్పుడిప్పుడే చెప్పకూడదని నిర్ణయించుకున్నాము, అయితే నువ్వు మమ్మల్ని అపార్ధం చేసుకుంటున్నావని తెలుసుకొని, మీ నాన్నగారు ఈ రోజు నీకు ఈ దృశ్యం చూపాలని నిర్ణయించుకున్నారు. నిజానికి ఇలా మనం విరాళం ఇస్తున్నామని ఎవ్వరికీ చెప్పవద్దు అని అన్నాము,కానీ ప్రేమ సమాజం నిర్వాహకులు మాకు తెలీకుండా ఆ ఫ్లెక్స్ పెట్టారు"అని అంది హేమ తల్లి హేమాతో.

హేమ ముందు తల్లికి సారీ చెప్పి, తరువాత నాన్నకూ సారీచెప్పి, ప్రేమ సమాజం పిల్లలు, వృద్ధులతో సరదాగా నూతన సంవత్సర వేడుకల్లో సమయం గడిపింది. ఆ తరువాత తండ్రి హేమాకి ఒక కానుకగా మంచి డైరీ ఒకటి ఇచ్చాడు. రాత్రి నిద్రపోయేముందు హేమ డైరీ రాస్తూ ఆ రోజు కార్యక్రమాలు వివరాలు పూర్తిగా రాసి, "ఇటువంటి మంచి హృదయాలు కలిగిన అమ్మానాన్నలకు పుట్టడం నా అదృష్టం... ఐయాం వెరీ వెరీ హ్యాపీ"అని ఆ రోజు దినచర్య రాయడం ముగించి డైరీని బోర్లించి నిద్రపోయింది,అనుకోకుండా ఆ డైరీలో హేమ రాసింది చూసి హేమ తలిదండ్రులు నిశ్చింతగా ఊపిరి పీల్చుకున్నారు, హేమ థాట్స్ లో మార్పు వచ్చినందుకు సంతోషించారు.

-మీగడ.వీరభద్రస్వామి
7893434721

మంచి మాట



ప్రతి దానిని పరీక్షించి, పరిశీలించని పిమ్మటే నమ్ము, అది బహుజనులకు తోడ్పడుతుందని తెలిస్తే దాన్ని అందరికీ అందించండి..


-స్వామి వివేకానంద

సుడోకు No: 85

1			9			7	8	2
			5	7			4	
	7	3	1					
5					3			
3	2					9	1	6
6			4	1	9			
		6			7		9	8
7		2				4		
	5				2			

More puzzles at www.GJRBooks.com

బాబా చెప్పిన కథలు



లోకేశుని వశం చేసుకుంటే లోకమే వశమవుతుంది

ఒకరాజుగారు ఒక గొప్ప ప్రదర్శనము ఏర్పాటుచేసాడు. ఆ ప్రదర్శన ప్రతేకత ఏమిటంటే అందులోని వస్తువులను ప్రజలు ఎవరికి నచ్చినవాటిని వారు యధేచ్ఛగా తీసుకొని పోవచ్చు. ప్రజలు తండోపతండాలుగా వచ్చి ఎవరికి నచ్చిన వాటిని వారు తీసుకొని పోతున్నారు. ఒక అమ్మాయి మాత్రం ప్రదర్శనను బాగా తిలకించి ఉత్తచేతులతో తిరిగి పోతున్నది. రాజుగారి దృష్టి ఆ అమ్మాయి మీద పడింది. ఆ అమ్మాయిని పిలిపించాడు. "అమ్మాయి! ఇంత పెద్ద ప్రదర్శనలో చిత్ర విచిత్రమైన వస్తువులున్నాయి. నీకేమీ నచ్చలేదా?" అని అడిగాడు. మరల "నీకు ఆశ అనేదే లేదా?" ప్రశ్నించాడు.ఆ అమ్మాయి "మహారాజా! వస్తువులన్నీ బాగున్నాయి. నాకు ఆశ లేకపోలేదు. కానీ ఒక దానిని ఆశిస్తే ఆ ఆశ అంతటితో ఆగదు. అనంతంగా పెరుగుతుంది. ఆశకు దాసురాలిని కాకుండా ఆశను జయిస్తే ఆశలే నాకు వశమవుతాయి!" కదా అన్నది. రాజుగారు



ఆ అమ్మాయి మాటలకు సంతోషించి "అమ్మాయి! నీకు ఈ ప్రదర్శనలో ఏది కావాలో కోరుకో నేనిస్తాను" అన్నాడు. "అయితే తప్పక ఇస్తారా!" అని అడిగింది. "తప్పక ఇస్తాను" అన్నాడు.

"నాకు మీరే కావాలి" అన్నది. ఇచ్చిన మాట దక్కించు కోవడానికి రాజుగారు ఆ అమ్మాయిని తన రాణిగా స్వీకరించాడు. అప్పుడు ఆ ప్రదర్శన కంతా ఆమె అధికారిణి అయింది కదా! ఈ కథలోని అంతరార్ధ మేమి? అత్యంత అద్భుతమైన ఈ సృష్టియే 'ఒక ప్రదర్శన. రాజుగారే భగవంతుడు. సృష్టిలో ఎవరికి కావలసిన దానిని వారు తీసుకుంటున్నారు,. కానీ వీరిలో కొందరు వైరాగ్యానికి ప్రతీక అయిన కథలోని అమ్మాయివలె "ఈవస్తువు లేమీ వద్దు, ప్రదర్శన యజమానియే కావాలి" అని కోరుకుంటారు. లోకేశుని వశము చేసుకుంటే లోకమే వశమవుతుంది.

నిన్నటి సుడోకు సమాధానం No: 84

1	6	7	5	3	8	4	9	2
3	5	4	2	9	1	6	7	8
9	2	8	4	6	7	5	1	3
7	3	6	9	8	5	2	4	1
5	8	2	1	4	6	7	3	9
4	1	9	7	2	3	8	5	6
6	9	5	8	1	4	3	2	7
2	4	3	6	7	9	1	8	5
8	7	1	3	5	2	9	6	4

More puzzles at www.GJRBooks.com


వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్

కొత్త ఏడాది .. కొంగొత్తగా సంబరాలు


దాడి వీరభద్రరావుని గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం అన్నిచోట్ల ఎంతో ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు నివాసంవద్ద బుధవారం ఉదయం నుంచి సందడి వాతావరణం నెలకొంది. జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అన్నిశాఖల అధికారులు విచ్చేసి దాడి వీరభద్రరావు, వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్, వైసీపీ నాయకులు దాడి జయవీర్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పూలబొకేలు, పండ్లు, స్వీట్లు అందజేశారు. అలాగే గజమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. నూకాంబిక ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అన్నపూర్ణ వేద పండితుల ఆశీర్వాదం అందజేసి అమ్మవారి ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సుంకరమెట్ట సత్యనారాయణస్వామివారి, దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వస్వామివారి, సంతోషిమాత, భోగలింగేశ్వరస్వామి వంటి తదితర ఆలయాలకు చెందిన అధికారులు వేదపండితులతో దాడి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందజేశారు. అలాగే ఆర్డీవో సీతారామా రావు, తహసీల్దార్ ప్రసాదరావు, జోనల్ కమిషనర్ శ్రీరామమూర్తి, సిబ్బంది, రూరల్ సీఐ పీవీ నర్సింహరావు, టౌన్ సీఐ భాస్కరరావు, ట్రాఫిక్ సీఐ బాబ్జీరావు, ఎస్ఐలు వెంకటేశ్వరరావు, స్వామినాయుడు, రామకృష్ణారావు, రాము, చక్రధరరావు, ఎక్సైజ్ సీఐ ఉపేంద్ర, పంచాయతీరాజ్ డీఈ వెంకటరావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ విల్లూరి పైడారావు దాడికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వైసీపీకి చెందిన మందపాటి జానకీరామరాజు, కొణతాల


ఏపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి దాడి, రత్నాకర్,

సత్యనారాయణ, మల్ల రాజా, కాండ్రేగుల కృష్ణ అప్పారావు, కొణతాల మురళీకృష్ణ, బొడ్డేడ శివ, సూరిశెట్టి రమణ అప్పారావు, జాజుల రమేష్, రేబాక రామారావు, కొణతాల గోపీకృష్ణ, బొడ్డపాటి


కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద

చినరాజారావు, పొలిమేర కోటి, మళ్ల లక్ష్మీప్రసాద్ (ఎంఎల్‌పీ), కోటిపల్లి జేజిబాబు, కర్రి శివన్నారాయణ, బొడ్డేడ అప్పారావు, పీవీ జగన్మోహన్, విల్లూరి శివసూర్యనారాయణ, పీడీ గాంధీ, మళ్ల బుల్లిబాబు, వేగి దొరబాబు, పెంటకోట శ్రీను, పాండ్రంకి సత్యారావు, బెల్లం వర్తకులు కర్రి సన్యాసినాయుడు(ఎస్ఎల్‌జీటీ), యల్లపు వెంక టరమణ, బొడ్డేడ రాము, కోలపర్తి కన్నబాబు, ఎన్టీఆర్ మార్కెట్ యార్డు కొలగార్లు, కలాసీల సంఘ ప్రతినిధులు, వేల్పులవీధి, గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ ప్రతినిధులు దాడి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు. అలాగే ఏపీటీఎఫ్ క్యాలెండర్‌ను దాడి వీరభద్రరావు, రత్నాకర్‌ల చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సత్యం, నీలావతి, బ్రహ్మానందం, దుర్గాప్రసాద్, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అమర్‌నాథ్ కార్యాలయంలో...

పట్టణంలో రింగురోడ్డులోగల వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్‌చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీరామారాజు(జానీ) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అమర్‌నాథ్‌ను గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సూరిశెట్టి రమణ అప్పారావు, మళ్ల బుల్లిబాబు, పలకా రాము, దంతులూరి దిలీప్‌కుమార్, కొణతాల మురళీకృష్ణ, గొర్లి సూరిబాబు, యల్లపు చంద్రమోహన్, బొడ్డేడ శివ, జాజుల రమేష్, ఉగ్గిన అప్పారావు, దంతులూరి శ్రీధర్‌రాజు, ఆడారి సూరిఅప్పారావు, బుద్ద సత్యనారాయణ, పలకా రవి, బుద్ద నాగేశ్వరరావు, నారపిన్ని చంద్రశేఖర్, శరగడం నాయుడు, ఏవీ రత్నకుమారి, కుండల రామకృష్ణ, కోన ఉమ, వినకోట రాజాసతీష్, ఆడారి శ్రీనివాసరావు, కొలిమల గోవింద్, దాడి ఈశ్వరరావు, పొలమరశెట్టి మురళీ, నారపిన్ని వెంకటరావు, నొట్ల వాసు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పుస్తకాలు, పెన్నులు అందజేసి ఎమ్మెల్యే అమర్‌నాథ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.


ఎంపీ సత్యవతి, విష్ణుమూర్తికు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం


ఎమ్మెల్సీ జగదీష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు

మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద కార్యాలయంలో...

మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కార్యాల యంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా గోవింద కేక్ కట్‌చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ మేరకు టీడీపీ నాయకులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు, మళ్ల సురేంద్ర, కొణతాల వెంకటరావు, పలకా సత్యనారాయణ, ఆళ్ల రాము, కామధేను ప్రసాద్, బొడ్డేడ మురళీ, దాడి వాసు, తాకాశి ఉమామహేశ్వరరావు(బాబు), బీఎస్ఎంకే జోగినా యుడు, కొణతాల నూకునాయుడు, దాడి జగన్, యాండ్ర రామకృష్ణ, కొణతాల శ్రీనివాసరావు, కాయల మురళీ, వేగి వెంకటరావు, వేగి గోపీకృష్ణ, రేఖా రమణ మూర్తి, కోట్ని బాలాజీ, నంబారు శ్రీనువాసరావు, దొడ్డి సూరిబాబు, కోట్ని నూకరాజు, పచ్చికోరు రాము, మేడిశెట్టి నూకరాజు, పొలిమేర ఆనంద్, గోల్డు వాసు, పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు విచ్చేసి పీలా గోవిందకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్సీ నాగజగదీష్ నివాసంలో...

ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగదీష్ కేక్ కట్‌చేసి అభిమానులకు, పార్టీ నాయకులకు పంపిణీ చేశారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ కేకేవీపీ నారాయణరావు, కొణతాల వెంక టరావు, పొలిమేర నాయుడు, సుంకర చంటి, మువ్వల అప్పలనాయుడు, కడిమిశెట్టి నర్సింగరా వు(సింగ్), కాయల మురళీ, పెంటకోట రాము, పెంటకోట సుబ్బలక్ష్మి, బొడి వెంకటరావు, పలకా సత్యనారాయణ, పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు కార్యకర్తలు జగదీష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీ డాక్టర్ సత్యవతి నివాసంలో...

అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బీవీ సత్యవతి నివాసం నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చినవారితో కళ కళలాడింది. వైసీపీ నాయకులు మందపాటి జానకీరామ రాజు, మళ్ల బుల్లిబాబు, బొడ్డే ప్రసాద్, గొర్లి సూరిబాబు, జాజుల రమేష్, పలకా రాము, సూరిశెట్టి రమణఅప్పా రావు, దాడి నారాయణరావు, పీడీ గాంధీ, ఆడారి సూరిఅప్పారావు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, దంతులూరి శ్రీధర్‌రాజు, పెంటకోట సోంబాబు, ఏవీ సత్యనారాయణ, యల్లపు భాస్కరరావు, కాండ్రేగుల చందు, బొలిశెట్టి శ్రీనివాసరావు, శంకరరావు, రాంబాబు, పైలా శ్రీనివాసరావు, కొటాన రాము, చుక్కా రామునాయుడు, షేక్ ఇస్మాయిల్, నూకాంబిక ఆలయ ఈవో అన్నపూర్ణ, పోలీసు, రెవెన్యూ, వివిధ శాఖలకు చెందిన అధికారులు, పెద్ద సంఖ్యలో సత్యవతి అభిమానులు, మహిళలు విచ్చేసి సత్యవతి, విష్ణుమూర్తి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ కార్యాలయంలో...

మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ కార్యాలయంవద్ద నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. పీలా నాగశ్రీనివాసరావు, పిల్లా కొండయ్యానాయుడు, కొణతాల మాధవ, మలసాల కిషోర్, ఎంఎల్‌వీ ప్రసాద్, పెంటకోట రమణ బాబు, బొడ్డేడ శేషు, పీవీజీ కుమర్, సత్యవతి, జమీలు, పీఎల్ఎన్ పట్నాయక్, పెద్ద సంఖ్యలో అభిమానులు కొణతాలకు శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ మాజీ చైర్మన్ జగన్ నివాసంలో...

అనకాపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ కొణతాల జగన్నాధరావునాయుడు(జగన్) నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కేఎం నాయుడు, పలకా సత్యనారాయణ, మళ్ల అచ్చియ్యనాయుడు, బొడ్డేడ జగన్నాధరావు, కొణతాల పూర్ణచంద్రరావు, విల్లూరి బాల, కొణతాల రమణ, రామకృష్ణ, యల్లపు సూరిఅప్పారావు, సుబ్రహ్మణ్యం, కొణతాల ప్రసాద్, డాక్టర్ గుప్త, నాయా బ్రాహ్మణుల సంఘ ప్రతినిధులు, ఆటో వర్కర్లు, రైల్వే కలాసీల సంఘ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో అభిమానులు జగన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.


జయవీర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎన్టీఆర్ వైద్యాలయం వైద్యులు


మున్సిపల్ మాజీ చైర్మన్ జగన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం


మాజీ మంత్రి కొణతాలకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

కిటకిటలాడిన శ్రీదుర్గాదేవి అమ్మవారి ఆలయం



కశింకోట, న్యూస్‌లీడర్: ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా కశింకోట శ్రీదుర్గాదేవి ఆలయంలో బుధవారం భక్తులతో కిటకిటలాడింది. నూతన సంవత్సరంలో తమకు మంచి జరగాలని కోరుతూ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

వృద్ధులకు నగదు, పండ్లు పంపిణీ


మాట్లాడుతున్న ఆనందరావు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: మండలంలోని వెంకుపాలెం గ్రామంలో ఉన్న ఓల్డేజ్‌హోంలో ఉన్న వృద్ధాశ్రమంకు సదా (సమైక్యత డెవలప్మెంట్ అసోసియేషన్) వారు నగదు, పండ్లు, ఫలహారాలు సంస్థ వారు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రెటరీ ఎస్.రాజశేఖర్, కన్వీనర్ అఖిల్ తరుణ్, చందు, వృద్ధాశ్రమ నిర్వాహకులు ఆనందరావు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఎమ్మెల్యే ధర్మశ్రీకి శుభాకాంక్షలు తెలియజేసిన అభిమానులు





చోడవరం, న్యూస్‌లీడర్: మండలంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వ హించారు ఉదయం నుంచి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంగా కొన్నా రు స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఎమ్మె ల్యేకు శుభాకాంక్షలు తెలిపేందుకు నాలుగు మండలాల నుంచి అధికారులు అనధికారులు పార్టీ కార్యకర్తలు అభిమానులు తరలి వచ్చారు అలాగే మాజీ ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజుకు అనేక మంది తరలి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లునాయుడు. మాజీ ఎంపీపీలు గూనూరు కొండతల్లి లకు పలువురు శుభాకాం క్షలు తెలిపేందుకు తరలి వచ్చారు. అలాగే గోవాడ సుగర్స్ ఎండీ వి సన్యాసి నాయుడుకు ఫాక్టరీ కార్మికులు. అధికారులు కలిసి శుభాకాం క్షలు తెలిపారు. అలాగే యూనియన్ నాయకులు శరగడం రాము నాయుడు. రాయిసూరిబాబు. ఎస్ నాయుడు అలాగే గోవాడ సుగర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు భాస్కరరావు . అల్లం రామ అప్పారావు. తలారి సత్యనారాయణ నారాయణ రావు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గోవాడలో ధర్మశ్రీ బ్రహ్మరథం...

మండలంలోని మేజర్ పంచాయతీ గోవాడ గ్రామంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కి బ్రహ్మరథం పట్టారు. వైసిపి నాయకులు ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో పలువురు మహిళలు కార్యకర్తలు అభిమానులు కలిసి గోవాడ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భారీ స్థాయిలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


ఎమ్మెల్యే గణేష్‌కు నోటు పుస్తకాలు అందజేస్తున్న మత్స్యశాఖ అధికారులు

నోటు పుస్తకాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: నూతన సంవత్సరం సందర్భంగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ నూతన ఒరవడి సృష్టించారు. తనను కలవడానికి వచ్చే వారు విద్యార్థులకు ఉపయోగపడేలా నోటు పుస్తకాలు, పెన్నులు, బ్యాగ్‌లు ఇవ్వాలని రెండు రోజుల ముందు నుంచి సోషల్ మీడియా ద్వారా ప్రసారం చేశారు. ఈ ప్రచారానికి మంచి స్పందన వచ్చింది. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఎమ్మెల్యేను కలిసిన అధికారులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు నోటు పుస్తకాలు, బ్యాగ్‌లు, పెన్నులు ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నర్సీపట్నం టౌన్ పోలీసులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, నర్సీపట్నం, మాకవరపాలెం, నాతవరం, గొలుగొండ మండలాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్ మాట్లాడుతూ 2020 నూతన సంవత్సరం ప్రజలకు మంచి కలగాలని ఆకాంక్షించారు.



మహిళలను ఆర్థికంగా ఆదుకోవడమే 'మానస మహాలక్ష్మి' ఆశయం

మాడుగుల, న్యూస్‌లీడర్: మహిళలకు పొదుపు అలవాటు చేసి వారిని ఆదుకోవడానికే మానస మహాలక్ష్మి మహిళా మ్యాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సంస్థ సీఈవో వూడికట్టు పరమేశ్వరరావు అన్నారు. బుధవారం ఉదయం ఆయన మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ప్రారంభమైన మానస మహాలక్ష్మి మహిళా మ్యాక్స్ నేటికి 20సంవత్సరాలు పూర్తయిందన్నారు. దీనికి సంబంధించి మాడుగుల, చీడికాడ, బుచ్చెయ్యపేట మండలాల్లో 3000మంది మహిళలు పొదుపు సభ్యులుగా ఉన్నారని, వారి జీవనోపాధికి అవసరమయ్యే విధంగా తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నామని అన్నారు. పొదుపు చేసే మహిళలు ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి పదివేల రూపాయలు భీమా సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో తమ సిబ్బంది ద్వారా పొదుపు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మానస మహాలక్ష్మి మహిళా మ్యాక్స్‌లో పొదు పుచేసే మహిళలకు కుటుంబ ఆర్థిక అవసరాలు నిమిత్తం, విద్యా, వైద్యం, వ్యాపారం వంటి కార్యక్రమాలకు స్వల్ప వడ్డీకే రుణ సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే తమ సంస్థలో ఐదుగురు మహిళలకు ఉపాధి నిమిత్తం ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని, ప్రతీ మహిళా తమ సంస్థలో పొదుపు చేయాలని ఆయన కోరారు.


మాట్లాడుతున్న సీఈవో పరమేశ్వరరావు



వలంటీర్ దారుణ హత్య

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: నర్సీపట్నం మున్సిపాలిటీలో 22వ వార్డు వాలంటరీగా పని చేస్తున్న రెడ్డి శ్రీదేవి అనే వివాహిత మహిళ మంగళవారం రాత్రి దారుణహత్యకు గురయ్యారు. ఆమె పని చేస్తున్న వార్డులోనే ఆమె ఇంటికి సమీపంలో హత్యకు గురయ్యారు. అయితే ఈ హత్య కేసులో నిందితుడిగా అనుమానిస్తున్న మురళీ అనే వ్యక్తి బుధవారం పోలీసులకు లంగిపోయారు. నర్సీపట్నం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు నర్సీపట్నం టౌన్ సిఐ బిసిహెచ్.స్వామినాయుడు తెలిపారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి వలసలు



మాడుగుల, న్యూస్‌లీడర్: నూతన సంవత్సరం సందర్భంగా మాడుగుల మండలంలో గొటివాడ అగ్రహారం గ్రామానికి చెందిన సుమారు 50మంది టీడీపీ కార్యకర్తలు మాజీ సర్పంచ్ నందారపు సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఉదయం మాడుగుల శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడిని ఆయ న స్వగ్రామమైన తారువాలో కలిశారు. వీరందరికి ముత్యాలనాయుడు వైఎస్సార్ సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పెదబాబు, శ్రీనాధు శ్రీనివాసరావు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, కొట్యాడ భాస్కర్, రొబ్బా మహేష్, సయ్యపురెడ్డి సత్తిబాబు, గండ్రేటి సుధ, ఎం.అశోక్ ఈ కార్యక్రమంలో భాగంగా బూడి ముత్యాలనాయుడుకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

మాడుగుల గ్రామంలో రావిచెట్టు జంక్షన్ వద్ద ఉన్న మండల పరిషత్ పాఠశాలలో (గెడ్డబడి) బూడి యువసేన, రొబ్బా మహేష్ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులకు, అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు నూతన సంవత్సరం సందర్భంగా పుస్తకాలు, పెన్నులు విద్యార్థులకు అందించారు.

మెడికల్ ఫార్మసీ క్యాంపస్ డ్రైవ్

నర్సీపట్నం రూరల్, న్యూస్‌లీడర్: నర్సీపట్నంలో శ్రీరామా స్వేర్ బిల్డింగ్ స్పైస్ టెక్నాలజీ(డిడియూజికెవై) సెంటర్ నందు సెంటర్ ఇన్‌చార్జ్ పద్మనాభుని రాయుడు, స్టూడెంట్ కౌన్సిలర్ పద్మనాభుని శ్రీసుమ ఆధ్వర్యంలో మెడికల్ పార్మసి వారి క్యాంప్ డ్రైవ్‌లో భాగంగా కెఎస్.శ్రీనివాసరావు, హెచ్ఆర్ పార్మసి కోర్సు పూర్తి చేసిన వారికి ఫార్మసి అసిస్టెంట్ కొరకు ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపస్ డ్రైవ్‌లో 22 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వారికి నెలకు వేతనం 9వేల వేతనం అని పేర్కొన్నారు. ఫార్మసీ అసిస్టెంట్ కోర్సుతో పాటు ఎలక్ట్రికల్‌లో ఉచిత వసతి, శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశం చూపించడం జరుగుతుంన్నారు. ఎవరైనా ఆసక్తి గల వారు 8143239324, 9553530343 సంప్రదించాలన్నారు



ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న అంకంరెడ్డి జమీలు

నాతవరం, న్యూస్‌లీడర్
నూతన సంవత్సర సందర్భంగా నాతవరం వైసిపి సీనియర్ నాయకులు అంకంరెడ్డి జమీలు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్‌ను బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతో పాటు పార్టీ మండల అధ్యక్షులు శెట్టి నూకరాజు, నాతవరం జెడ్పీహెచ్ఎస్ స్కూల్ చైర్మన్ పోలుపర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నర్సీ పట్నం ఏబిఎం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గిరి, ఉపాధ్యాయులు కళాశాల కరస్పాండెంట్ అయిన జమీలుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాఖ రూపురేఖను మారుస్తాం

వీఎంఆర్‌డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఉత్తరాంధ్ర మణిహారమైన విశాఖ పట్నం రూపు రేఖల్ని ఏడాది లోగా మార్చేస్తామని విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు పేర్కొ న్నారు. మంగళవారం విఎంఆర్డిఏ కార్యలయం లో విఎంఆ ర్డిఏ కమిషనర్ కోటేశ్వరరావు తో కలసి ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి విఎంఆర్డిఏకు చెందిన రూ. 380 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన గావించారని, ఇది వుడా చరిత్ర లోనే గొప్పవిషయమని అన్నారు. విశాఖపట్నం అభివృద్ధికి ప్రభుత్వం కంకణం కట్టుకుందని, వారి ఆలోచనలకు అనుగుణంగా విఎంఆర్డిఏ అడుగులు వేస్తుందని అన్నారు. దృకృథ ప్రణాళిక పై 3 జిల్లాల ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో చర్చించడం జరి గిందని, విఎంఆర్డిఏ పరిధిలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఈ ప్రణాళిక తోడ్పడుతుందని తెలిపారు. పరిపాలనా వికేంద్రీకరణ జరిగితేనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని, కార్యనిర్వాహక రాజధానిగా విశాఖను ప్రకటించడం స్వాగతిస్తున్నామని అన్నారు.

సైన్స్ సిటిగా విశాఖ: కమిషనర్ కోటేశ్వరరావు
విశాఖపట్నంను సైన్స్ సిటీ గానూ, టూరిజం హబ్ గానూ మార్చుతామని విఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కోటేశ్వరరావు తెలిపారు. విఎంఆర్డిఏ ద్వారా ముఖ్యంగా మాస్టర్ ప్లాన్ రహదారుల అభివృద్ధి చేపడుతున్నామని, వీటి ద్వారా ట్రాఫిక్ కష్టాలు తీరడమే కాక ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, తద్వారా సంబంధిత రంగాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఇందు కోసం 5 మాస్టర్ ప్లాన్ రహదారులను త్వరలో ప్రారంభిం చనున్నామని తెలిపారు . యువత లో సైంటిఫిక్ టెంపర్ ను పెంచడానికి వరల్డ్ క్లాస్ నేచురల్ హిస్టరి పార్క్ అండ్ మ్యూజియం ను 88 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేశామని అన్నారు. దీనిలో మానవ జీవన పరిణామక్రమం, ఓషణోగ్రఫీ పై అధ్యయనం, పి.హెచ్.డి చేస్తున్న వారికి రిసర్చ్ ఇన్స్టిట్యూట్ తదితర అంశాల తో ఒక నాలెడ్జ్ పార్క్ గా తీర్చిదిద్దనున్నామని పేర్కొన్నారు. అస్ట్రానమికి సంబంధించి సైంటిఫిక్ సెంటర్ లాగా కైలాస గిరిపై ప్లానిటోరియం ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బీచ్ రోడ్ నందు ఉన్న మ్యూజియం లన్నిటిని ఇంటెగ్రేట్ చేస్తూ ఇంటెగ్రేటెడ్ మ్యూజియం ను విత్ అండర్గ్రౌండ్ పార్కింగ్ తో చేపడుతున్నట్లు వివరించారు. వచ్చే నెల లోగా ముఖ్య మంత్రి శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులన్నిటి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఏడాది లోగా దశల వారీగా పూర్తి చేసి కొన్నిటిని ప్రజల ముందుకు తీసుకురావడానికి ప్రణాళికలు వేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి మాస్టర్ ప్లాన్ మార్చ్ 2020 తో ముగుస్తుందని, కొత్త మాస్టర్ ప్లాన్-2041 ముసాయిదా తయారుచేయడం జరిగిందని, రెండు నెలలు పాటు ప్రజల, మేధావుల, ప్రజా ప్రతినిధుల నుండి సలహాలను, సూచనలను తీసుకుని తుది మాస్టర్ ప్లాన్ జూన్-20 కల్లా ప్రకటిస్తామని అన్నారు. ఎన్.ఏ .డి పై వంతెన పనులు వేగంగా జరుగుతున్నాయని, అవాంతరాలను అధిగమించి ఫిబ్రవరి నాటికల్లా అప్పర్ రోటరీని రాకపోకలకు వినియోగంలోనికి తెస్తామని అన్నారు. ఈ సమావేశంలో సెక్రెటరీ ఏ.శ్రీనివాస్, విభాగధికృలు హరిప్రసాద్, సురేశ్, లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

1/70 చట్టాన్ని ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయాలి



కొయ్యూరు, న్యూస్‌లీడర్
రాజ్యాంగంలోకి 5వ షెడ్యూల్, 1/70 చట్టాన్ని ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయాలని గిరిజన సంఘం నేత ఎస్.సూరిబాబు డిమాండ్ చేశారు. ఈ విషయమై స్థానిక తహశీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులు తాత్కాలిక నివాసం కూడా ఉండరాదని రాజ్యాంగం చెబుతోన్నప్పటికీ ఏజెన్సీలో రోజురోజుకూ గిరిజనేతరుల సంఖ్య అధికమవుతోందన్నారు. దీనిని ప్రభుత్వం ఎందుకు నిరోధించడం లేదని ప్రశ్నించారు. ఈ తీరు ఇలాగే కొనసాగితే ఇప్పటికే రాజకీయ అండ దండలు సంపాదించుకున్న గిరిజనేతరులు మును ముందు మరిన్ని అక్రమ కట్టడాలకు పాల్పడతారని ఆయనన్నారు. కాగా గిరిజనుల హక్కులకు తాము భంగం కలిగించడం లేదని గిరిజనేతరులు చెప్పడం వి ద్దూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం లక్ష్మణ్, కాకర చిన్నారావు, వీరబాబు, జి.శ్రీను పాల్గొన్నారు.

'సరస్' ఎగ్జిబిషన్‌ను సందర్శించండి



మాట్లాడుతున్న ఏపీఎం గోవిందరావు

గొలుగొండ, న్యూస్‌లీడర్
విశాఖపట్నంలో ఏయూలో అఖిలభారత డ్వాక్రా బజార్ కేంద్రాలను ప్రతీ ఒక్కరు సందర్శించాలని ఏపిఎం గోవిందరావు తెలిపారు. భారతదేశంలో ఉన్న 20 రాష్ట్రాల నుండి వివిధ కళల ద్వారా తయారీ చేసిన వస్తువులు ఏయూలో ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని మండలంలో ఉన్న డ్వాక్రా సంఘాల ప్రతినిధులు, సభ్యులు తిలకించాలని కోరారు. వీటిని పరిశీలించడం వలన సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందటం జరుగుతుందన్నారు. అన్ని రాష్ట్రాల నుండి హస్త కళలకు చెందిన వస్తువులు ఇక్కడ ఎగ్జిబిషన్ ఉంచడం వలన వాటిపై అవగాహన పెరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రతీ గ్రామం సంఘం పరిధిలో సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అవగాహన పెంచుకోవడం వలన ప్రభుత్వం బ్యాంక్‌లు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

తెలుగు రాష్ట్రాలకు మేలు జరగాలి



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ : రాష్ట్రానికి ప్రజలకు మంచి జరగాలనే లక్ష్యంతో చినము షిడివాడ శ్రీ శారదాపీఠంలో నిర్వహించిన అతిరుద్ర, లక్ష చండీ యాగ పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న పీఠాధిపతి శ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి అన్నారు, ఈ సందర్భంగా ఆయన అనుగ్రహ భాషణ చేస్తూ గ్రహ కూటమి ద్వారా ఉత్ప న్నమయ్యే నష్ట నివారణకు ఈ యాగంవల్ల మేలు జరగాలని కోరారు. ఈ యాగం అత్యంత వైభవోపేతంగా నిర్వహించి ఘనంగా పూర్ణాహుతి గావించనట్టు వెల్లడించారు. ఈ యాగాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠలతో సంపూర్ణం చేసారని, దేశనలుమూలల నుంచి నిష్ణాతులైన ఋత్వికుల సారధ్యంలో యాగాన్ని సంపూర్ణం చేసినట్టు పేర్కొన్నారు. పవిత్ర వేద మంత్రాలమధ్య 108 రకాల వనమూలికలు, సుగంధ ద్రవ్యాలు, పట్టువస్త్రాలు, గంధపు చెక్క తదితర ద్రవ్యాలను పూర్ణాహుతిలో విని యోగించారన్నారను. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డిఎ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ పాల్గొని ఆశీస్సులు అందు కున్నారన్నారు. ఈ సందర్భంగా శ్రీ శారదాపీఠం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా అవయవదానం



సీలేరు, న్యూస్‌లీడర్: ఆర్వీనగర్ గ్రామంలో నూతన సంవత్సర సందర్భంగా మంగళవారం అవయవ దానానికి ముందుకు వచ్చారని మానవ సేవా పౌండేషన్ చైర్మన్ దుమంతి సత్యనారాయణ తెలిపారు. ఆర్వీనగర్ గ్రామం చిటికెల వరహాలబాబు జనవరి 1న పుట్టిన రోజు సందర్భంగా చిటికెల రాజు, డిఆర్ఓ ఎపిఎఫ్‌డిసి, సోమశేఖర్(డిఆర్ఓ), ఎపిఎఫ్‌డిసిలు ధారబాబు, సురేష్, గ్రామ వాలంటీర్, దుర్గాప్రసాద్, దారబాబు, అరుణ్, పండు మొత్తం 8 మంది తమ మరణాంతరం తమ అవయవాలను దానం చేయుటకు అంగీకరిస్తూ అంగీకర పత్రాలు సత్యనారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిటికెల నానిబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఆసక్తి గల వారు 9440216147 నంబరుకు సంప్రదించాలన్నారు.

చురుగ్గా తూటిపాల రహదారి పనులు



మాకవరపాలెం, న్యూస్‌లీడర్
తాడపాల నుంచి అప్పన్నదొరపాలెం వరకు రహదారి పనులు చురుగ్గా సాగుతున్నాయి. గత ఏడాది అప్పటి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఈ రహదారి నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారు. దీంతో పనులు ప్రారంభించారు. తాడపాల నుంచి తూటిపాల, మామిడిపాలెం, అడిగర్లపాలెం, అప్పన్నదొరపాలెం వరకు ఈ పనులు చేపడుతున్నారు. ప్రస్తుతం కల్వర్టుల పనులు పూర్తి చేసి, తారురోడ్డు నిర్మాణానికి పిక్క వేసి రోలింగ్ చేస్తున్నారు. ఈ నిర్మాణ పనులు పూర్తయితే ఆరు గ్రామాల ప్రజలకు రవాణా సదుపాయం మరింత మెరుగుపడుతుందని అంటున్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ సత్తా చాటాలి

జిల్లా వైసీపీ సమన్వయకర్త చిన్న శ్రీను



బొబ్బిలి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా కార్యకర్తలు పనిచేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ ఢంకా మోగించి సత్తా చాటాలని విజయనగరం జిల్లా వైసీపీ సమన్వయకర్త చిన్న శ్రీను కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శం బంగి వెంకట చిన్నప్పలనాయుడు అధ్యక్షతన నియోజ కవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దానికి ముఖ్య అతిథులుగా చిన్న శ్రీనుతో పాటు విజ యనగరం పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడు నెలలు గడుస్తుందని ఈ ఏడు నెలల్లో ఏ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రతి సంక్షేమ పథకం పేదలకు అందేలా కార్యకర్తలు బాధ్యత వహించాలన్నారు. రానున్న సాఫ్ట్ ఎన్నికలలో అన్ని చోట్ల వైసీపీ విజయం సాధించేలా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఎప్పటినుంచి గ్రామాల్లోనూ పట్టణాల్లో కమిటీలు వేసుకుని కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి మూడు రోజుల ప్రక్రియను తెరపైకి తీసుకు వచ్చారని దీన్ని ఉత్తరాంధ్ర ప్రజలు స్వాగత్ ఇస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. అనంతపురం ఎమ్మెల్యే చిన్నప్పలనాయుడు మాట్లాడుతూ నవరత్నాలు ప్రతి పేదవాడికి అందేలా చూడాలన్నారు గ్రామాల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. అనంతరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానవర్గం ఇచ్చిన ఆదేశాలను అంతా తూచా తప్పకుండా పాటించాలని కోరారు. ఐక్యమత్యంతో కార్యకర్తలు పనిచేసి సార్వత్రిక ఎన్నికల్లో ఏ విధమైనటువంటి ఫలితాలు సాధించాము అదేవిధంగా స్థానిక ఎన్నికల ఫలితాలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇంటి గోపాలరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు సావు కృష్ణమూర్తినాయుడు, చెలికాని మురళీకృష్ణ, పార్టీ నాయకులు మరిశర్ల రామారావు, నల్ల నాగభూషణం, రేజేటి విశ్వేశ్వరరావు సుంకరి సాయి, బొద్దల సత్యనారాయణ, గోపి, పాలవలస ఉమామహేశ్వరరావు, అప్పాజీ పాల్గొన్నారు.

పైడి ఉప కులాలకు ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలి

రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప ప్రకాశరావు డిమాండ్



సాలూరు : రాజ్యాంగం ద్వారా పైడి కులంతో పాటు దాని ఉప కులాలకు ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలని భారత రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశరావు డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఆర్టికల్ 342 (1) ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పైడి కులంతో పాటు దాని ఉప కులాలు షెడ్యూల్డ్ ట్రైబ్ జాబితాలో స్పష్టంగా పేర్కొందన్నారు. ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ సీరియల్ నెంబర్ 35లో పోరజ, బోడొ, బొండా, దరువు, డిడువా, పైడి, జేడియా, ముంగిలి, పెంగు, ఏలియా తదితర కులాలు షెడ్యూల్డు తెగల జాబితాలో ఉన్నాయని ఆ హక్కుల్ని అనుభవించే చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గతంలో రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన స్టే వల్ల ఆయా కులాల వారికి ఎస్టీ కుల ధృవీకరణ పత్రం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వవలసిందిగా ఇటీవలే హైకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. అదేవిధంగా బోయ, వాల్మీకి కులాలు షెడ్యూల్ ఏరియాలో ఉన్న వారికి ఇస్తున్నారని ప్రకాష్ తెలిపారు. గిరిజన సర్టిఫికెట్లపై 20 సంవత్సరాలుగా తమ పార్టీ న్యాయ పోరాటం చేస్తుందని పలువురు ఎమ్మెల్యేలు, మం త్రులపై చేసిన పోరాటంలో కూడా విజయం సాధించి నట్లు తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా సంక్రమిం చిన హక్కులు నకిలీ గిరిజనులు అనుభవించాలని చూస్తున్నారన్నారు. పైడి కులస్థులతో పాటు ఉప కులాలవారు చేసే పోరాటానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. కొద్ది రోజుల్లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



మంత్రి అవంతికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మంత్రి అవంతి శ్రీనివాస్‌ను బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న రెడ్డిపల్లి జగదీష్ బాబు. ఈ సందర్భంగా పూలబొకేతో కాకుండా నోట్ పుస్తకాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామాల్లో నూతన సంవత్సర సంబరాలు



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: మండల పరిధిలో వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి 2019 వీడ్కోలు చెబుతూ 2020కి ఘన స్వాగతం పలుకుతూ పల్లి గ్రామంలో సందడి చేశారు దీనిలో భాగంగా 2020లో ప్రజల్లో ఆనందాలు వెల్లివిరిశాయి. ఈ నూతన సంవత్సరం ముందుగానే సంక్రాంతి కళ మండల కేంద్రంలో అన్ని ప్రాంతాల్లో కనువిప్పు కలిగించేలా పూర్వికల సాంప్రదాయం ప్రతి చోట కనిపించింది.

పద్మావతి సేవలు భేష్: అవంతి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: పర్యావరణ పరిరక్షణకు విశాఖను కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు విశ్వాస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షు రాలు బి పద్మావతి చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని రాష్ట్ర మంత్రి వర్యులు మొత్తం శెట్టి శ్రీనివాస్ తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం ఈరోజు పద్మావతి రూపొందించిన జ్యూట్ బ్యాగ్స్ ను ఆయన ఆవిష్కరించారు. ప్రజలందరూ ప్లాస్టిక్ రహిత విశాఖను చేసి తద్వారా స్వచ్ఛభారత్‌లో దేశంలో అగ్రస్థానంలో నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. పద్మావతి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో చేశానని ఇంకా ముమ్ముందు కూడా తన విశ్వాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవలను విస్తృతస్థాయిలో స్థాయిలో చేపడతాం అని ఆవిడ పేర్కొన్నారు.

'మీ కోసం మీల్స్' స్కీంకు డ్రైవర్స్ యూనియన్ రూ.10వేలు వితరణ



విజయనగరం : జిల్లా కలెక్టర్ పేద ప్రజలకోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మీ కోసం మీల్స్ స్కీమ్‌కు జిల్లా డ్రైవర్స్ యూనియన్ రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసింది. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్ డాక్టర్ హరి జవహర్‌లాల్‌కు కలెక్టరేట్‌లో యూనియన్ నాయకులు అందజేశారు. ప్రతి సోమవారం స్పందన కార్యక్రమానికి జిల్లా కేంద్రానికి వస్తున్న పేద ప్రజలకు కేవలం రూ.10కే కడుపు నిండుగా భోజనం పెట్టే పథకాన్నికలెక్టర్ అమలు చేస్తున్నవిషయం తెలిసిందే. వికలాంగులకు పూర్తి ఉచితంగా భోజనం పెట్టే కార్యక్రమానికి కూడా ఆయన ఇటీవలే శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి చిరుద్యోగులైనా ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన డ్రైవర్స్ అసోసియేషన్‌ను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి.రాజకుమారితోపాటు డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి.శ్రీరాములు, జిల్లా అధ్యక్షులు ఎం.రామారావు, గౌరవాధ్యక్షులు ఎస్.రాజేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు జి.కృష్ణ, కోశాధికారి ఎన్.జగన్నాధరాజు, సంఘం నాయకులు కె.నారాయణరావు, ఎకెఎం రాజు, వి.బంగార్రాజు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో షటిల్ టోర్నమెంట్!



సెటిల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎస్ ఐ పి.రాజారావు

పెదబయలు న్యూస్‌లీడర్: 2019 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి (2020) స్వాగతిస్తూ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పి.రా జారావు ఆధ్వర్యంలో సెటిల్ టోర్నమెంట్‌ను నిర్వ హించారు. ఈ యొక్క టోర్నమెంట్‌కు 20 జట్లు పాల్గొనగా డాక్టర్ అలీఫ్, హెచ్ఎం సాల్మన్‌రాజ్ నిలిచారు. పోలీసులు వీరికి బహుమతులతో పాటు నగదును కూడా అందించారు. ఈ పోటీల్లో పెదబయలు మండలం నుండి ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఎస్ఐ కస్తూర్బా వసతిగృహంలో, జి టి డబ్ల్యు వసతి గృహం1, సి ఏ హెచ్ పాఠశాలలకు నూతన సంవత్సర కేకును అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

'అమ్మఒడి' పథకాన్ని సద్వినియోగించుకోండి



తెర్లాం : అమ్మఒడి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాదికారి జె.త్రినాధ్‌రావు సూచించారు. కూనాయవలస, డి.గదబవలస, లింగాపురం తదితర గ్రామాల్లో గ్రామసభలు జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి నెల 9వ తేదిన రాష్ట్రప్రభుత్వం విన్నూత రీతిలో ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుకున్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల కళాశాలల తల్లుల పేరిట అమ్మఒడి పథకాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వ పనితీరు ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. అందుకు ఈలోగా ఎలాంటి అభ్యంతరాలు గాని ఫిర్యాదులుగాని ఉంటే తన దృష్టికి తీసుకువచ్చే పరిష్కరించుకోవచ్చునని ఆయన తమ ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వెల్ఫర్ అసిస్టెంట్లు సిఆర్‌పిలు, మాజీ సర్పంచులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాగిరెడ్డికి శుభాకాంక్షలు



గాజువాక, న్యూస్‌లీడర్ : గాజువాక నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డిని 65వవార్డు వైసీపీ నేత యువశ్రీ, కార్యకర్తలు, అభిమానులు ఆయన స్వగృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గాజువాక ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ సంవత్సరమంతా ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే వైసీపీ ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషిచేస్తోందని రాబోయే రోజుల్లో మరింత ప్రజా రంజకంగా పాలన సాగిస్తుందని చెప్పారు.

నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఎలయన్స్ క్లబ్ నార్త్ ఈస్ట్ వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా నిరాశ్రయులకు, అనాధలకు దుప్పట్లు పంపిణీ చేసినాము. తీవ్రమైన చలిగాలులు ఆపైన చలికాలం సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్స్ మెయిన్ రోడ్డు ఫ్లై ఓవర్ కింద, బస్సు షెల్టర్‌లోనూ, ఫుట్‌పాత్‌లపైన తీవ్రమైన చలిని తట్టుకోలేక నిద్రిస్తున్న నిరాశ్రయులందరినీ నిద్ర లేపి వారికి దుప్పట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని 31వ తేదీ రాత్రి 11 గంటల నుండి 1గంట వరకు ఆర్టీసీ కాంప్లెక్స్ మొదలుకొని డిఆర్ఎం ఆఫీస్ రైల్వే స్టేషన్ రోడ్డు, చావులమదుం, రైలు బ్రిడ్జి ఇవతల వరకు నిర్వహించినాము. ఈ కార్యక్రమంలో ఎలయన్స్ క్లబ్ నార్త్ ఈస్ట్ అధ్యక్షులు కె.మధుబాబు, కార్యదర్శి ఎ.వి.పి. చంద్రశేఖర్, కోశాధికారి జె.లక్ష్మణరావు, ఎలయన్స్ ప్రతినిధులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, చెన్నా కృష్ణమూర్తి, పి.ఎన్.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణ ఆవశ్యకత కోసం
2020 క్యాలెండర్



2020పర్యావరణ పరిరక్షణ రోజులనూ, ఆవశ్యకతనూ తెలియజేసే క్యాలండర్‌ను గ్రీన్ క్లైమేట్ టీమ్ ముద్రించింది. ఇది ప్రతి విద్యార్థికీ, ప్రతి ఒక్కరికీ అవసరమే. ప్రపంచం ప్రస్తుతం పర్యావరణ పరంగా అత్యవసర పరిస్థితిని కలిగి ఉంది. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించవలసిన అవసరం ఉంది. ఇటువంటి తరుణంలో తెలుగు, ఇంగ్లీషు రెండు బాషల్లో ముద్రించిన ఈ క్యాలండర్ ప్రతి ఒక్కరికీ ఉపకరిస్తుంది. ప్రతి విద్యా సంస్థలోనూ ఈ క్యాలండర్‌ను వినియోగించి విద్యార్థుల చేత పర్యావరణ దినోత్సవాలు నిర్వహించాలనీ, పర్యావరణ హితంగా జీవించాలనే కోరికతో ఈ క్యాలండర్ గురించిన సమాచారం ప్రతి ఒక్కరికీ అందజేస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణ గురించి క్లుప్తంగా

జనవరి 4 నుండి 10 వరకు చమురు, సహజ వాయువు పరిరక్షణా సప్తాహం. ప్రపంచ వ్యాప్తంగా చము రు, సహజవాయువుల విషయంలో చాలా జాగ్రత్తపడ వలసిన అవసరం ఉంది. అవి భవిష్యత్తులో లభించడం అంతంత మాత్రమే. వీటి మీద ఆధారపడటం తగ్గించు కోవాలి. వీటిని దుర్వినియోగం చేసుకోరాదు. మన ఆరో గ్యాన్ని పాడుచేసుకోరాదు. ప్రత్యామ్నాయాల మీద దృష్టి పెట్టాలి. జనవరి 26న అంతర్జాతీయ పర్యావరణ విద్యా దినం. భవిష్యత్తు తరాలూ, సమస్త జీవావరణం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. పర్యావరణ విద్య అనేది మొక్కుబడిగా కాకుండా ప్రతి విద్యార్థీ పూర్తి స్థాయిలో అవగాహన కలిగించుకుని తమ భవిష్యత్తు జీవనం గురిం చి తెలుసుకునేలా ఉండాలి. ప్రకృతిలో జీవించే మనిషి ఆ ప్రకృతిని నాశనం చేసుకుంటూ మనుగడ సాగించడం అసా ధ్యం అన్నది జగమెరిగిన సత్యం. దీని గురించి పూర్తి స్థాయి అవగాహన విద్యార్థులకు కలిగించేదిగా పర్యావరణ విద్య ఉండాలనీ, దానికి సైతం ఉత్తీర్ణత విషయంలో మిగిలిన సబ్జెక్టులతో సమానంగా గుర్తింపు ఇవ్వాలి. అధ్యాపకులను ఏర్పాటు చేయాలి. ఇందుకు ప్రపంచ వ్యాప్తంగా ఐక్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

ఫిబ్రవరి 2 అంతర్జాతీయ చిత్తడి నేలల రోజు. వాస్త వానికి చిత్తడి నేలలతో ఎకరాకి 33 వేలు లాభం కలుగు తుంది. కార్బన్ సింక్స్ అయిన ఈ చిత్తడి నేలలు చాలా కాలం నుండి ధ్వంసమైపోతున్నాయి. 1970 దశకం నుండి చిత్తడి నేలల ప్రాముఖ్యత గురించి, వీటి ఆర్థిక విలువల గురించీ నిపుణులు చెబుతున్నా ఎవరూ పట్టించుకోలేదు. దీని ఫలితంగా 1993 సంవత్సరం వచ్చే సరికి చిత్తడి నేలల పరిమాణం సగానికి తగ్గిపోయింది. అంటే, మానవాళి 50 శాతం చిత్తడి నేలలను నాశనం చేసింది. ప్రకృతి భీభత్సాల నుండి సహజ రక్షణ కల్పించేవి ఈ చిత్తడి నేలలే! వీటివలన ఎకరానికి రూ.33,000/-లు ఆదా అవుతుందని నిపుణులు లెక్కకట్టారు.

ఫిబ్రవరి 4 ప్రపంచ కాన్సర్ దినం. వాస్తవానికి ప్రపం చ వ్యాప్తంగా రసాయన ఎరువులూ, రసాయన క్రిమిసం హారకాలతో కూడిన పంటల వల్ల, విభిన్న విషతుల్యమైన రంగులు వాడిన ఆహారం భుజించడం వల్ల కాన్సర్ విప రీతంగా పెరిగిపోతుంది.

ఫిబ్రవరి 28 జాతీయ సైన్సు రోజు. ప్రపంచమంతా సైన్స్ మీదే ఆధారపడి ఉంది. దీనిని విద్యార్థులకే కాదు సమస్త ప్రజానీకానికీ వివరించడానికి ఇది ఉపకరిస్తుంది. సైన్స్ గురించి తెలుసుకోకుండా మానవ మనుగడ సాధ్యం కాదు.

మార్చి 3 ప్రపంచ వన్యప్రాణుల పరిరక్షణా రోజు. 2000 సంవత్సరంలో జరిగిన పరిశీలనలో తేలిన అంశం ఏమిటంటే మన దేశంలో 210 జంతుజాతులు ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. దీంట్లో 86 జాతుల క్షీరదాలు, 70 జాతుల పక్షులు, 25 జాతుల సరీసృపాలు, 3 జాతుల ఉభ యచరాలు, 3 జాతుల చేపలు, 2 జాతుల మొలస్కాలు, 21 జాతుల అకసేరు కాలున్నాయి. ఇవే కాక 244 జాతుల మొక్కలు ప్రమాద స్థితిలో ఉన్నాయి.

మార్చి 20 ప్రపంచ పిచ్చుకల పరిరక్షణా రోజు. వాస్తవానికి రైతు నేస్తం పిచ్చుక. ఇవి వరి పంటకూ ఇతర పంటలకూ చేసే మేలు ఎంతో ఉంది. మన ఇంటి పిచ్చుక అంతరించిపోతే వచ్చే చేటు వర్ణనాతీతం. అందుకే వాటిని కాపాడుకోవాలి.



మార్చి 21 ప్రపంచ అడవుల పరిరక్షణా రోజు. అభివృద్ధి అనే పేరుతో ప్రపంచ వ్యాప్తంగా ఏటా 170 లక్షల హెక్టార్ల విస్తీర్ణపు అడవిని కోల్పోతున్నాం. ఇలా కొనసాగితే రాబోయే ముప్ఫై సంవత్సరాలలో భూమండలంలో అడవులన్నీ కోల్పోతాం. ఇప్పటికే ప్రపంచంలో 110 దేశాలలో 50 శాతం కంటే ఎక్కువ వన్య ప్రాణుల ఆవాసాలు నాశనమయ్యాయి. అడవులు లేకుంటే ఆక్సిజన్ ఎక్కడ నుండి వస్తుంది. జీవావరణానికి కావలసిన ఆహారం ఎక్కడ నుండి వస్తుంది.

మార్చి 22 ప్రపంచ జలాల పరిరక్షణా రోజు. రానున్న పదేళ్లలో రెండు వంతుల జనాభాకు దాహం సమస్య ఉంటుంది. ప్రజల ప్రతి అవసరానికి నీరే ఆధారం. నీటి అవసరానికి - లభ్యతకు మధ్య అగాధం అంతకంతకూ పెరిగిపోతోంది. ఐక్యరాజ్యసమితి గణాంకాల ప్రకారం ప్రపంచంలోని 276 నదులలో 60 శాతం జలవ నరులు అడుగంటిన స్థితిలో ఉన్నాయి. నీటి వనరుల కోసం 1820 సంవత్సరం నుంచి 2001 సంవత్సరం మధ్య కాలంలో 450 అంతర్జాతీయ జల ఒప్పందాలు జరిగాయి. అయినా ఫలితం అంతంత మాత్రమే. 80 శాతం మందికి కలుషిత నీటివల్లనే అనారోగ్యం వస్తోంది. సంవత్సరానికి 1.5 మిలియన్ల పైబడి 5 ఏళ్ళ లోపు పిల్లలు బలవుతు న్నారు. మన దేశంలో సుమారు 82,000 ఆవాస ప్రాంతాలకు నీటి ఎద్దడి వున్నట్లు అంచనా.

మార్చి 23 ప్రపంచ వాతావరణ పరిరక్షణా రోజు. వాతావరణం ఎంతగా మారిపోయిందన్నది తెలియచెప్పాయి హుదూద్, చెన్నై, ముంబయి వరదలు. అందుకే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ స్పందించవలసిన అవసరం ఉంది.

ఏప్రిల్ 7 ప్రపంచ ఆరోగ్యదినం. వాస్తవానికి మనం పీల్చే గాలినీ, నీటినీ, ఆహారాన్నీ సమూలంగా విషతుల్యం చేసుకుంటున్నాం. అందువల్లే అనేక రోగాలు వస్తున్నాయి. అందుకే మనమంతా ప్రకృతి ఆధారిత వ్యవసాయం చేయాలి.

మే 22 అంతర్జాతీయ జీవవైవిధ్య పరిరక్షణా రోజు. భూ ఉపరితలం మీద సమస్త జీవరాశి ఒక దానిమీద ఒకటి ఆధారపడి జీవిస్తున్నాయి. ఏ జీవి అంతరించినా దాని ప్రభావం మానవాళి మీదే పడుతుందన్నది గమనించాలి.

జూన్ 5 ప్రపంచ పర్యావరణ పరిరక్షణా రోజు. పర్యావరణం దెబ్బతింటే సమస్యలు వస్తాయన్నది మనం ప్రస్తుతం చవిచూస్తున్నాం. వస్తున్న విపత్తులన్నీ మానవ తప్పిదాల వల్లే. అందుకే మనమంతా పర్యావరణ హితంగా జీవించాలి.

జూన్ 8 ప్రపంచ మహా సముద్రాల పరిరక్షణా రోజు. వాస్తవానికి మానవాళి భవిష్యత్తు ఆహార కేంద్రం సముద్రం. ఇది తెలిసి కూడా సముద్రాలను చెత్తకుండీలా వాడుకుం టున్నాం. దీని వల్ల కలిగే విపత్తులను సమస్త జనావళికీ చాటి చెప్పాలి. ప్లాస్టిక్ ఒక్కటే కాదు ఇతర వ్యర్థాలనూ సముద్రాల్లోనికి వెళ్ళకుండా చర్యలు చేపట్టాలి.జూన్ 17 ప్రపంచ కరువు కాటకాల నివారణా రోజు. వాతావరణ మార్పుల వల్ల వరదలూ, తుఫానులే కాదు, కరువుకాటకాలూ కూడా ఏర్పడుతున్నాయి. అందుకే వాతావరణం వేడెక్కకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

ఆగస్టు 12 ప్రపంచ ఏనుగుల పరిరక్షణా రోజు. భూఉపరితలం మీద ఏ జీవి అంతరించినా దాని ప్రభావం తీవ్రంగా వుంటుంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అధికంగా అంతరించిపోతున్న జీవుల్లో ఏనుగు ఉంది.



ఏనుగులు అంతరించడం అంటే అడవులు అంత రించడమే. ఇందుకుగాను ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.

సెప్టెంబర్ 16 ఓజోన్ పరిరక్షణా రోజు. ఓజోన్ పొర అంతరించడం వల్ల కలుగుతున్న నష్టం, దానిని కాపాడుకో వలసిన అవసరం మానవాళి మీద ఏ స్థాయిలో ఉందనేది ప్రతిఒక్కరూ తెలుసు కోవాలి. ఓజోన్ పొర దెబ్బతింటే వచ్చే జబ్బు లూ, జీవావరణానికి కలిగే నష్టం వర్ణనాతీతం.

అక్టోబర్ నెల బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహనా మాసం. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు ఎందుర్కొంటున్న సమస్య ఇది. దీని గురించి అవగాహన కలిగించడం ఇందుకు గల మూలాలకు అడ్డుకట్ట వేయడం ప్రతి ఒక్కరి తక్షణ కర్తవ్యం.

నవంబర్ 24 పరిణామ క్రమం రోజు. డార్విన్ మహాశయుడు చెప్పిన పరిణామ క్రమంలో ప్రతి జీవినీ కాపాడుకోవలసిన బాధ్యత మానవాళి మీద ఉంది. మనిషి జీవుల గూడు నేయలేదు. అందులో తానూ ఒక భాగం మాత్రమే. అందుకే సమస్త జీవావరణాన్ని పరిరక్షించుకుం టేనే మానవమనుగడ సాధ్యం అనేది మనమంతా గుర్తుంచుకుని సమస్త జీవరాశినీ కాపాడుకోవాలి.

డిసెంబర్ 2 జాతీయ కాలుష్య నియంత్రణా దినం. జాతీయ కాలుష్య నియంత్రణ విషయంలో పెద్దగా ఎవరూ పట్టించుకోవడం లేక పోవడం వల్ల దీనిని ఏర్పాటు చేశారు. మన ఢిల్లీ స్మాగ్ చూసిన తర్వాత కూడా కాలుష్య నియంత్రణకు దృష్టి పెట్టకపోతే మన భవిష్యత్తును మనమే ఛిద్రం చేసుకున్న వారమవుతాం.

డిసెంబర్ 5 ప్రపంచ నేలల పరిరక్షణా రోజు. పంట లకు వినియోగిస్తున్న రసాయనాలు నేలలను నిర్జీ వంగా మార్చేస్తున్నాయి. నేలలు నిర్జీవం అవ్వడమంటే మన మను గడ కూడా ప్రశ్నార్థకమ వుతుందన్నది గుర్తించి భవిష్యత్తును ఆరోగ్యకరంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రణాళి కలు రూపొం దించి, వాటి అమలుకు శ్రీకారం చుట్టాలనే ఆలోచనలతో ఈ క్యాలండర్ రూపొందించడం జరిగింది.

డిసెంబర్ 23 జాతీయ రైతుల దినోత్సవం. సమస్త ప్రజలకూ ఆహారాన్ని అందించే రైతుల ఆత్మహత్యలకు అడ్డుకట్టవేసి ఆత్మగౌరవంతో హాయిగా జీవించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. గిట్టుబాటు ధర కల్పించాలి. ప్రకృతి ఆధారిత వ్యవసాయానికి పెద్ద పీట వేయాలి. రైతులే విత్తనాలు దాచుకునే పూర్వపు విధానం తిరిగి అలవర చుకోవాలి. విషతుల్య రసాయనాలు లేని ఆహారం ప్రతి ఒక్కరికీ లభించేందుకు అందరినీ చైతన్య పరచాలి.

-జె.వి.రత్నం, గ్రీన్ క్లైమేట్



ఎదురు కాల్పుల్లో అమరులైన ఇద్దరు జవాన్లు

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని నౌషెరా సెక్టార్‌లో బుధవారం భద్రతా బల గాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఇద్ద రు జవాన్లు మృతిచెందారు. ఆ ప్రాంతంలో ఉగ్రమూకల కదలికలపై సమాచారం అందుకున్న బలగాలు నిర్బంధ తనిఖీలు చేపట్టాయి. ఈ క్రమంలో జవాన్ల కదలికల్ని పసిగట్టిన ముష్కరులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. దీంతో సైనికులు ఎదురుకాల్పులు ప్రారంభించారు. ఇంకా ఉగ్రమూకల ఏరివేత ఆపరేషన్ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఉగ్రవాద చర్యలను ఆపకుంటే వాటి మూలాలపై దాడి చేసే హక్కు భారత్‌కు ఉందని స్పష్టం చేశారు. మెరుపు దాడులు, బాలాకోట్‌పై వైమానిక దాడుల ద్వారా దీన్ని ఇప్పటికే ఆచరణలో చూపినట్లు పేర్కొన్నారు. అయినా మూకలు రెచ్చిపోవడం గమనార్హం.

'ప్రభుత్వాదేశాలను అనుసరించడమే మా విధి'

త్రిదళాధిపతిగా రావత్ తొలి సందేశంత్రిదళాధిపతిగా రావత్ తొలి సందేశం



దిల్లీ: కొత్త త్రిదళాధిపతి(సీడీఎస్) జనరల్ బిపిన్ రావత్ నేడు బాధ్యతలు స్వీకరించారు. దిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం సైనిక గౌరవ వందనం స్వీకరించారు. సైనిక దళాల్లో రాజకీయజోక్యం పెరిగిపోతోందన్న ఆరోపణలపై ఈ సందర్భంగా ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. తాము అధికారంలో ఉన్న ప్రభుత్వ ఆదేశాల మేరకే పనిచేస్తామని.. రాజకీయాలకు దూరంగా ఉంటామని వివరించారు. అలాగే సీడీఎస్ విధులపైనా స్పష్టతని చ్చారు. "సీడీఎస్‌కి స్పష్టమైన లక్ష్యాలు ఉన్నాయి. మూడు దళాలు సమన్వయంతో పనిచేసేలా చూడాలి. మేమంతా ఒక బృందంగా పనిచేస్తాం. మూడు దళాలు విడివిడిగా సాధించే ఫలితాల కంటే.. కలిసి పనిచేస్తే వచ్చే ఫలితం మరింత మెరుగ్గా ఉండాలి. దాన్ని సాధించేందుకు సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది" అని రావత్ వివరించారు. వనరుల్ని సద్వినియోగపరచుకోవడం, సంయుక్త శిక్షణపైనా సీడీఎస్ దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పాకిస్థాన్, చైనా సరిహద్దుల వెంబడి ఉత్పన్నమయ్యే భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత సైన్యం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని మంగళవారం జనరల్ బిపిన్ రావత్ పేర్కొన్న విషయం తెలిసిందే. మంగళవారం ఆయన సైన్యాధిపతిగా పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా సైన్యం ఆయనకు గౌరవ వందనం సమర్పించింది. జాతీయ యుద్ధ స్మారకం వద్ద అమరజవాన్లకు ఆయన నివాళులర్పించి మాట్లాడారు. రక్షణశాఖ పరిధిలో కొత్తగా ఏర్పాటైన సైనిక వ్యవహారాల విభాగానికీ రావత్ నాయకత్వం వహిస్తారు.

'నిప్పు-నీరు' మధ్య విలవిల

ఆస్ట్రేలియాలో చుట్టుముట్టిన కార్చిచ్చు

తప్పించుకునే దారిలేక బీచ్‌లలో చిక్కుకుపోయిన వేలమంది



సిడ్నీ: ముందు చూస్తే ఉవ్వెత్తున ఎగుస్తున్న అలలతో సాగరం.. వెనుక చూస్తే తరుముకొస్తున్న రాకాసి అగ్ని కీలలు. మధ్యలో చిక్కుకుపోయిన వేల మంది ప్రజలు. ఆస్ట్రేలియాలోని ఆగ్నేయ ప్రాంతంలో కార్చిచ్చు మహోగ్ర రూపం దాల్చడంతో ఉత్పన్నమైన పరిస్థితి ఇది. లక్షల ఎకరాల్లో అడవులు, గడ్డినేలలను స్వాహా చేస్తూ.. పర్యాటకులు ఎక్కువగా సందర్శించే తీర ప్రాంతాలను కార్చిచ్చు ముంచెత్తింది. దీంతో అనేక పట్టణాల్లో ప్రజలు ప్రాణాలు అరచేతపట్టుకొని పరుగు లుతీశారు. కొత్త సంవత్సరాదిని ఆస్వాదించేందుకు వచ్చిన వేల మంది పర్యాటకులు సహా పలువురు స్థానికులు తప్పించుకోలేకపోయారు. అగ్నికీలలు రోడ్డు మార్గాన్ని మూసేయడంతో వీరు బీచ్‌ల దగ్గరకు పరుగులు తీశారు. ఇప్పుడు ముందు నుయ్యి వెనుక గొయ్యిలా వీరి దుస్థితి ఉంది. ఒక్క మల్లకూట పట్టణ తీరంలో దాదాపు 4వేల మంది చిక్కుకుపోయారు. ఈ పట్టణంలో కార్చిచ్చు పొగ ధాటికి పట్టపగలే చీకట్లు అలముకొన్నాయి. పలు తీర ప్రాంతాల్లో కొందరు ధైర్యం చేసి పడవలతో సముద్రంలోకి వెళ్లిపోయారు. కొందరు లైఫ్ జాకెట్లు కూడా సిద్ధంగా ఉంచుకు న్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో చిట్టచివరి ప్రయత్నంగానే సముద్రంలోకి వెళ్లాలని విక్టోరియా అత్యవసర నిర్వహణ సంస్థ తెలిపింది. తీర ప్రాంతాల్లో చిక్కుకుపోయిన వారిని రక్షించడానికి సైన్యం సేవలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. సముద్రం పక్కన ఉన్న అనేక ఇతర పట్టణాల్లోనూ కార్చిచ్చు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. న్యూసౌత్ వేల్స్ రాష్ట్రంలో అగ్నిమాపక సిబ్బంది ఒకరు చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు. పెరుగుతున్న వేసవి తీవ్రత, పెను గాలులు తోడుకావడంతో సోమవారం నుంచి అగ్నికీలలు మహోగ్ర రూపం దాల్చాయి. సిడ్నీ, మెల్‌బోర్న్ వంటి నగరాల శివార్లకు వ్యాపించాయి. మెల్‌బోర్న్ శివార్లలోని ఐదు ప్రాంతాల్లో ఉంటున్న దాదాపు లక్ష మందిని సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అధికారులు సూచించారు. శివారు ప్రాంతాల్లో వాయు మార్గంలో నీటిని చల్లారు.



స్వీయ నిషేధానికి కట్టుబడి ఉండబోం :కిమ్

సియోల్ (ఉత్తర కొరియా): దీర్ఘ పరిధి గల క్షిపణి, అణు ప్రయోగాలపై తమకు తా ముగా విధించుకున్న స్వీయ నిషేధానికి (మారటోరియం) ఇకపై కట్టుబడి ఉండబో మని ఉత్తర కొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ ప్రకటించారు. త్వరలోనే మరో కొత్త వ్యూహాత్మక ఆయుధాన్ని వెలుగులోకి తేను న్నామని ఆయన వెల్లడించారు. అమెరికా తమ దేశంపై శత్రుత్వ వైఖరిని అవలంభిం చటం ఆపేంత వరకూ తాము ఆయుధాల రూపకల్పనను కొనసాగిస్తామని కిమ్ స్పష్టం చేశారు. వర్కర్స్ పార్టీ ఆఫ్ కొరియా సెంట్రల్ కమిటీ సర్వసభ్య (ప్లీనరీ) సమావేశంలో ఆయన ఇటీవల ప్రసంగించారు. ఇరుదేశాల మధ్య సాగుతున్న ద్వైపాక్షిక చర్చలను తన రాజకీయ ప్రయోజనాల కోసమే అమెరికా అపివేసిందని కిమ్ ఆరో పించారు. శాంతి భద్రతల స్థాపనకు ఇరు దేశాల నేతలు జూన్ 2018నుంచి ఇప్పటి వరకు మూడు సార్లు సమావేశమైనప్పటికీ చెప్పుకోదగిన ఫలితాలు లభించలేదు. ఐక్యరాజ్యసమితి తమపై విధించిన అంత ర్జాతీయ ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని ఉత్తర కొరియా పట్టుపట్టింది. దీని ఫలితంగా చివరిగా 2019 ఫిబ్రవరిలో ఉత్తర కొరియా, అమెరికాల మధ్య హనోయ్ సమావేశంలో జరిగిన చర్చలు విఫల మయ్యాయి. అప్పటినుంచి కొరియాను చర్చలకు ఆహ్వానించాలన్న వాషింగ్టన్ ప్రయత్నాలు ఫలించలేదు. ఈ నేపథ్యంలో ఉత్తర కొరియా ఇటీవలి కాలంలో స్వల్ప పరిధి క్షిపణి ప్రయోగాల పరీక్షలను చేప ట్టింది. ఇటువంటి పరీక్షలను చేపట్టరా దంటూ ఐక్యరాజ్య సమితి విధించిన ఆంక్షలను సైతం ఆ దేశం బేఖాతరు చేయటం గమనార్హం. కాగా తమ అణువిధానం అమెరికా వైఖరి పైనే ఆధారపడి ఉంటుందని కూడా కిమ్ వివరించారు.

దిన ఫలాలు

గురువారం 2-1-2020

మేషం: కొత్త పనులు ప్రారంభించి సకాలంలో పూర్తిచేస్తారు. సంఘంలో ఆదరణ పొందుతారు. ఇంటా బయటా అను కూలంగా ఉంటుంది. చిన్ననాటి మిత్రులతో ఆనందం.

వృషభం: కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. నూత న కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ప్రముఖులతో పరిచ యాలు పెరుగుతాయి. వ్యాపారాలు అభివృద్ధి సాగుతాయి.

మిథునం: ముఖ్యమైన వ్యవహారాలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితులు సాయం చేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి. ఆరోగ్య సమస్యల నుంచి బయటపడతారు.

కర్కాటకం: ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. మిత్రుల నుంచి ధన, వస్తులాభాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాల లో అభివృద్ధి సాధిస్తారు. ఉద్యోగాలలో ప్రమోషన్లు దక్కుతాయి.

సింహ: సంతానానికి ఉద్యోగలాభం దక్కుతుంది. యత్నకా ర్యసిద్ధి లభిస్తుంది. ప్రముఖలతో పరిచయాలు మరింత పెరు గుతాయి. అరుదైన సన్మానాలు పొందుతారు.

కన్య: బంధువులతో ఏర్పడిన వివాదాలు సమసిపోతాయి. శ్రమ మరింత పెరుగుతంది. ఆరోగ్యం విషయంలో అప్రమ త్తంగా ఉండాలి. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది.

తుల: ముఖ్యమైన వ్యవహారాలు నిదానంగా సాగుతాయి. ప్రయా ణాలలో నూతన మిత్రులు పరిచయమవుతారు. రుణాలు కొం తవరకు తీరుతాయి. ఉద్యోగులకు ఊహించని హోదాలు.

వృశ్చికం: చేపట్టిన పనుల్లో ఆటంకాలు తొలగిపోతాయి. ప్రయా ణాలలో నూతన మిత్రులు పరిచయమవుతారు. రుణాలు కొంతవరకు తీరతాయి. ఉద్యోగులకు ఊహించని హోదాలు

ధనుస్సు: వ్యవహారాలలో విజయం దక్కుతుంది. కుటుంబం లో శుభకార్యాల ప్రస్తావన వస్తుంది. పాతబాకీలు వసూలవు తాయి. సామాజిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు.


మకరం: మిత్రులతో ఏర్పడిన వివాదాలు సమసిపోతాయి. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. ప్రయాణాలలో తొం దరపాటు తగదు. సంతానం నుంచి సహాయసహాకారాలు

కుంభం: పాత బాకీలు వసూలవుతాయి. అనారోగ్య సమస్యల నుంచి బయపడతారు. ముఖ్యమైన పనులు విజయవంతంగా పూర్తిచేస్తారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

మీనం: ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. ముఖ్యమైన నిర్ణయాలలో సొంత ఆలోచనలే శ్రేయస్కరం. వ్యవహారాలలో విజయం సాధి స్తారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి పథంలో సాగుతాయి.

లీడర్ విశాఖపట్నం గురువారం 2-1-2020 8

నూతన సంవత్సర శుభాకాంక్షలు







ఘనంగా సత్యదేవుని గ్రామోత్సవం


అన్నవరం : తూర్పు గోదావరి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్న వరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజు ఘనంగా గ్రామో త్సవం నిర్వహిస్తారు. ముందుగా అర్చకులు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను వివిధ సుగంధ భరిత పుష్పములతో అలంకరించి




పల్లకిలో ఆశీస్సులు గావించి ఊరేగింపుగా వేదపండితుల మంత్రో చ్చారణ మంగళ వాయిద్యాల నడుమ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పల్లకిలో గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో లో అర్చ కులు ఆలయ అధికారులు వ్రత పురో హితులు గ్రామస్తులు పాల్గొన్నారు.. అలాగే నూతన సంవత్సరం కావడంతో సత్య దేవుని సన్నిధి భక్తులతో కిటకిట లాడింది.














శ్రీ పైడిమాంబ అమ్మవారి నూతన పాలకవర్గం


ఎన్.ఎ.డి, న్యూస్‌లీడర్ : స్థానిక జీవీఎంసీ 43 వార్డ్ రామ్మూర్తి పంతులపేట శ్రీ పైడిమాంబ అమ్మవారి నూతన పాలకవర్గం ఎంపికైంది. ఈ మేరకు పాలకవర్గ సభ్యులు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా కాండ్రేగుల వెంకటరావు, ఉపాధ్యక్షులుగా సరకం నాగ పరదేశ్వరరావు పెంటకోట సత్యారావు కార్యదర్శిగా మద్దాల వెంకట అప్పారావు, కోసం అధికారిగా కాండ్రేగుల వెంకట రావు, జాయింట్ సెక్రటరీగా హేమంత్ కుమార్ మరియు సదరం బాను, దాడి




కిరీటి, కోరిబిల్లి వెంకటరావు తదితరులు ప్రమాణ స్వీకారం చేసారు.











Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL leaderramanamurthy@gmail.com, Telephone Nos. 0891-2720909, 93485 50909